


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

పేజీలు 8

మంగళవారం | 17 ఫిబ్రవరి 2026


## సునీల్ కుమార్‌కు రెడ్యం పరామర్శ

-త్వరిత కోలికై ఆకాంక్ష - ఆరోగ్యం కుదుటపడాలని ప్రార్థన

-వైసిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి..



**కడప మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్.సి. సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్ కుమార్ ఇటీవల కర్నూలులోని విశ్వ భారతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బైపాస్ శస్త్రచికిత్స చేయించుకొని ఆరోగ్యంగా కడప నగరంలోని స్వగృహానికి చేరుకున్నారు, ఈ సందర్భంగా వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి సోమవారం సాయంత్రం ఆయన నివాసానికి వెళ్లి పులి సునీల్ కుమార్‌ను పరామర్శించారు, శస్త్రచికిత్స అనంతర ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని, త్వరితగతిన పూర్తిగా కోలుకొని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు, ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ పులి సునీల్ కుమార్ త్వరగా ఆరోగ్యంగా మారి జనజీవన స్రవంతిలోకి రావాలని యేసు ప్రభువును ప్రార్థించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కడప నగర నాయకుడు షేక్ సెన్సార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇదెక్కడి దౌర్జన్యం...

-ఆగని వైసిపి నాయకుల దౌర్జన్యాలు

- కొత్త తిమ్మరాచపల్లి లో టిడిపి కార్యకర్త ఇల్లు నేలమట్టం.

- గతంలో కూడా ఇదే తీరు కనబరిచిన వైసిపి నాయకులు.

-ఇండ్లు నిర్మాణంలో ఉండగా జెసిబి తో కూల్చి తమపై దాడి చేశారని టిడిపి నాయకుల ఫిర్యాదు.

మండలంలో వైసీపీ నాయకుల భూకబ్జాలకు అంతే లేదని విమర్శ

తమకు న్యాయం చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు.

## -ఇంటినే కూల్చేస్తారా

**నందలూరు మేజర్ న్యూస్:**నందలూరు మండలంలో వైసిపి నాయకుల ఆగడాలకు అంతు పంతు లేదని మరో సంఘటన రుజువు చేసింది. అసలు చట్టంతో పని లేకుండా ఉందని సోమవారం జరిగిన సంఘటన చూస్తే స్పష్టంగా తెలిసిపోతుంది. బలహీనమైన వ్యక్తులపైన తమ దౌర్జన్యలను కొనసాగిస్తూ ఇష్టారాజ్యంగా ఒక నిర్మాణంలో ఉన్న ఇంటిని కూల్చివేయడం చూస్తుంటే పరిస్థితి ఏంటో ఇచ్చే అర్థమవుతుంది. నందలూరు మిగతా 2లో




## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం

-జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా

**కడప కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ వారితోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడువివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. మిగతా 2లో





## కళ్యాణం కమనీయం

-అంగరంగ వైభవంగా హత్యరాల తేతేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

-పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ చైర్మన్,దేవస్థానం ఈవో,వేద పండితులు ....

-హత్యరాల మహా క్షేత్రాన్ని వేగంగా అభివృద్ధి చేస్తాం,,

-సతీ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించిన చమర్తి జగన్మోహన్ రాజు

**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్:** కళ్యాణం కమనీయం అనే రీతిలో పవిత్ర పుణ్యక్షేత్రం హత్యరాలలోని శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తుల సమక్షంలో మిగతా 2లో

## ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ నచికేతి విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారము జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో మిగతా 2లో



## అభివృద్ధి, సంక్షేమాలకు సమతూకం ఈ బడ్జెట్

### -ఏపీ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు



సిద్ధవటం మేజర్ న్యూస్: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ సర్వజన హితంగా ఉందని ఏపీ స్టేట్ నూర్ భాషా / దూదేకుల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు రాజంపేట కొనియాడారు. బడ్జెట్ అంచనా: రూ. 3,32,205 కోట్లతో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా బడ్జెట్ రూపొందించబడిందిగత ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిన రాష్ట్రాన్ని, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ బడ్జెట్ ఎంతో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు చివరగా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ప్రజల అవసరాలను గుర్తించి అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గార్ల సమష్టి కృషికి ఈ బడ్జెట్ ఒక నిదర్శనం అని డాక్టర్ నాగూరు వీరభద్రుడు ఆంధ్రప్ర ప్రదేశ్ నూర్ భాషా దూదేకుల వర్గాల ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలు మరియు నాయకులు ఈ బడ్జెట్ వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

## స్వర్ణ మంజరి అవార్డు అందుకున్న విద్యార్థులు



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: మండల పరిధిలోని తిప్పులూరు గ్రామంలో ఉన్న శ్రీ సాయి చరణ్ టాలెంట్ హై స్కూల్ విద్యార్థులు హైదరాబాదులో స్వర్ణ మంజరి అవార్డు కైవసం చేసుకోవడం పట్ల పాఠశాల వ్యవస్థాపకులు మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాదులో జరిగిన శ్రీ వాగ్దేవి సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో తమ పాఠశాలకు చెందిన అక్షర, అంజలి, తేజస్విని, రాధిక అనే విద్యార్థినీలు అవార్డు అందుకున్నారని ఆయన వివరించారు. స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి వారి ముఖ్య పుష్పాంజలి డాన్స్ పోటీలలో తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఆయన పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్యతో పాటు వివిధ నృత్య సాంస్కృతిక పోటీలలో ప్రత్యేక ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందుతుండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కాగా అవార్డులు అందుకున్న విద్యార్థిను లను ఆ పాఠశాల ఉపాధ్యాయులు బృందం ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం

**(మొదటి పేజీ తరువాయి)**ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకం గా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు..అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ ఓబుళమ్మ, ఎంప్లాయిమెంట్ మరియు టూరిజం శాఖ అధికారి సురేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**(మొదటి పేజీ తరువాయి)**ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె. ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి సుధాకర్ పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం





**(మొదటి పేజీ తరువాయి)** వేదమంత్రాల సాక్షిగా నిర్వహించారు. సోమవారం నాడు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కళ్యాణ మహోత్సవానికి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కుటుంబ సమేతంగా స్వామివార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. కుటుంబ సమేతంగా కళ్యాణం లో పాల్గొని, అంగరంగ వైభవంగా జరిగిన స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని, క్యూ లైన్ లోని భక్తులకు స్వయంగా మజ్జిగను అందించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, దర్శనానికి వచ్చిన ప్రతి ఒక్కరికి స్వామివారి దర్శనం అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఎంతో మహిమగల హత్యరాల కామాక్షి త్రేతేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం చాలా ఆనందంగా ఉందని,కళ్యాణం అందరికీ మంచి జరిగేలా లోకకళ్యాణంగా మారుతుందని ఆకాంక్షిస్తున్నానని,ప్రతి భక్తునికి స్వామివారి కృప ఉండాలని జగన్ మోహన్ రాజు ఆకాంక్షించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని ఏర్పాట్లు చేశామని,భవిష్యత్తులో గొప్ప క్షేత్రంగా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన తెలియజేశారు.వచ్చే ఏడాది మరింత మెరుగ్గా కళ్యాణాన్ని కనువిందు చేసేలా ఏర్పాటులు చేస్తామని,భవిష్యత్తులో రాజంపేట ప్రాంతంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా హత్యరాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకుంటామని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతకుముందు చమర్తి జగన్ మోహన్ రాజు కి ఆలయ చైర్మన్ పూల నాగమణి నరసింహులు ఆధ్వర్యంలో దేవస్థానం ఈవో మరియు వేద పండితులు ఘనంగా పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య చమర్తి దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సమేతంగా చమర్తి తేతేశ్వర స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,అలయ డైరెక్టర్లు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇదెక్కడి దౌర్జన్యం,,

**(మొదటి పేజీ తరువాయి)**మండలంలోని నల్లతిమాయపల్లె పంచాయతీ పరిధిలో గల కొత్త తిమ్మరాజు పల్లి లో సర్వే నంబర్ 163 నందు ఇంటి నిర్మాణం చేపట్టిన సూరి,నీలమ్మ అనేవారు. ముంపు ప్రాంత బాధితులైన వీరు అనేక సంవత్సరాల నుండి అక్కడే పూరి గుడిసెలు వేసుకుని నివసించేవారు. ఇటీవల ప్రభుత్వం వారికి అది ప్రభుత్వ స్థలం కావడంతో తాము ఇల్లు నిర్మించుకుంటామని ఒకటిన్నర సెంట్లు దాదాపు 15 లక్షల రూపాయలు లోన్ తీసుకుంది మరి ఇల్లు నిర్మిస్తే, అది తమ స్థలమని కొందరు వైసీపీ నాయకులు ఏకంగా జెసిబి తో నిర్మించిన ఇంటిని నేలమట్టం చేయడం చూస్తుంటే అసలు వారికి చట్టంపై కానీ అధికారులపై కానీ ఎటువంటి గౌరవం ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇల్లు నిర్మాణం చేస్తున్నారని తెలుసుకున్న కొందరు వైసిపి నాయకులు అక్కడికి వచ్చి నిర్మాణంలో ఉన్న ఇంటిని జెసిపి ద్వారా కూల్చి వేయడం జరిగింది అని బాధితులు కన్నీరు మున్నీరవుతూ వాపోయారు. గతంలో కూడా తమపై దాడులు చేయడం జరిగిందని, ఆ సమయంలో మండల తహసీల్దార్ ఇది ప్రభుత్వ భూమి అని అర్హులైన వారికి కేటాయించడం జరిగిందని చెప్పడంతో వెనుకడుగు వేసిన వైసిపి నాయకులు నేడు తమపై దాడి చేసి ఇంటిని కూల్చడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు మండలంలో ఎక్కడ ప్రభుత్వ భూమి ఉన్న దాని బినామీ పేర్లతో కబ్జాల పర్వం కొనసాగిస్తూ వచ్చారనీ, నేటికీ ఒక్కో నాయకుడు వద్ద కొన్ని వందల బినామీ పేర్లతో ప్రభుత్వ భూములు ఉన్న వారిపై ప్రభుత్వ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. గత ప్రభుత్వంలోనే మాకు ఈ భూమిని ప్రభుత్వ అధికారులు కేటాయించడం జరిగిందని, అందులో మేము ప్రస్తుతం ఇంటి నిర్మాణం చేసుకుంటున్న సమయంలో ఓర్వలేని వైసీపీ నాయకులు తమపై దాడికి పాల్పడ్డారని నీలమ్మ, సూరి లు వాపోయారు. తమ ఇంటి నిర్మాణాన్ని దౌర్జన్యంగా కూల్చివేసి తమ మీద దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు అధికారులకు ఫిర్యాదు చేశారు.



**ఇస్తారాజ్యంగా కూల్చివేతలా?**

నందలూరు మండలంలో గత ప్రభుత్వంలో అనేక అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వంలో కబ్జాలు జరిగాయని, అయితే ఎవ్వరూ కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, నేడుతాము సొంత గూడు కోసం ఒకటిన్నర సెంటు భూమిలో ఇల్లు నిర్మాణం చేసుకుంటుంటే దౌర్జన్యంగా ఇలా చేయడం వలన తాము రోడ్డు పాలయ్యామని, అధికారులు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యమని, గతంలోనే తమకు ఈ స్థలంలో ఇంటి నిర్మాణానికి దరఖాస్తు కూడా చేస్తున్నామని, అయితే నేడు ఇంత దౌర్జన్యంగా పట్టపగలు అందరూ చూస్తూ ఉండగా తమపై దాడి చేసి మరి ఇంటిని కూల్చడం చూస్తుంటే వీరు మమ్మల్ని బతకనిచ్చే లేరని, భవిష్యత్తులో తమకు ప్రాణహాని కూడా ఉందని, భూములకు కబ్జా కోసం ఎవరి ప్రాణాలైనా తీసే ఇలాంటి వ్యక్తులు తమ గూడుతోపాటు ప్రాణాలను కూడా తీసుకునే అవకాశం ఉంది కాబట్టి వెంటనే వారిపై చర్యలు తీసుకొని తమకు రక్షణ కల్పించాలని బాధితుల కోరుతున్నారు.

**పోలీస్ వారిని వివరణ కోరగా:**

ఈ విషయము గతంలో మా పరిధిలోనికి వచ్చిందని దీనిపై పూర్తి వివరాల కోసం తహసిల్దార్ వివరణ కోసం ఉన్నామని, ఇది ప్రభుత్వ భూమి నా, లేక పట్టా భూమి నా అన్ని సమాచారం అందిన వెంటనే తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి దుర్మరణం




**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట: మండల పరిధిలోని చెర్లోపల్లి సమీపాన ఉన్న కడప చెన్నై జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి.11 గంటలకుజరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని పంచాయతీ కార్యదర్శి ముక్కర సురేష్ బాబు (55) దుర్మరణం చెందారు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని మంటపంపల్లి గ్రామంలో గల ఎస్సీ కాలనీకి చెందిన ముక్కర సురేష్ బాబు ప్రస్తుతం చెప్పలి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం సురేష్ బాబు ఆయన సొంత పనుల నిమిత్తం ఆయన తల్లితో కలిసి కడపకు వెళ్లి ూ్రా 04=6501 గల బైకులు తిరిగి వస్తుండగా కనుమలోపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన తన కు, ఆయన తల్లికి స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతో కడప రిమ్స్ లో తన తల్లి ని చేర్పించి, మండపంపల్లి లో గల స్వగృహంలో తన తల్లికి కావాల్సిన చీర, దుప్పట్లను తీసుకొని కడప రిమ్స్ కు వెళ్తుండగా చెర్లోపల్లి సమీపాన ఉన్న కడప జాతీయ రహదారి పైకి రాగానే వెనుక వైపు నుండి జార్ఖండ్ కు చెందిన జీఖ22జ7794 నంబర్ గల లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సురేష్ బాబు తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సురేష్ బాబు మరణంతో స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పీఎం నిమిత్తం సురేష్ బాబు మృత దేహాన్ని కడప రిమ్స్ కు తరలించారు.

# రాయలసీమ స్థాయి తైక్వాండో పోటీలలో మై స్పేస్ తైక్వాండో అకాడమీ క్రీడాకారులకు పథకాలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్** రాయలసీమ స్థాయి తైక్వాండో పోటీలలో మై స్పేస్ తైక్వాండో అకాడమీ క్రీడాకారులకు పథకాలు సాధించారని అకాడమీ డైరెక్టర్ మహమ్మద్ సలీం, కోచ్ లు మహబూబ్ బాషా, ఇస్మాయిల్, రియాజ్ తెలిపారు. ఈ నెల 14, 15 వ తేదీన నంద్యాల జిల్లాలో జరిగిన 2వ రాయలసీమ స్థాయి తైక్వాండో పోటీలకు ప్రొద్దుటూరు లోని మై స్పేస్ తైక్వాండో అకాడమీ క్రీడాకారులు సుమారు 20 మంది పాల్గొని, సబ్ జూనియర్ బాల బాలికల విభాగంలో మంచి ప్రతిభ కనబరచి జాహిదా, ఫాతిమా, సుస్మిత, సాకిబ్ , ఫహద్, జోగిశ్వర్, హుస్సేన్ లకు బంగారు పతకాలు, సయ్యద్, జతిన్, సాయి తేజ రజత పతకాలు గెలుపొందారని, అదే విధంగా జూనియర్ విభాగంలో జాహ్నవి, మూస, శ్రవణ్ లకు బంగారు పతకం శివ సుబ్రమణ్యం లు రజత పతకం గెలుపొందగా, సీనియర్ విభాగంలో ఇనాయతుల్లా, అబూ బకర్ లు బంగారు పతకాలు గెలుపొందారని వివరించారు. ఈ రాయలసీమ స్థాయి పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబర్చిన మై స్పేస్ తైక్వాండో అకాడమీ క్రీడాకారులను వారు సోమవారం అభినందించారు.

# ఘనంగా గంగమ్మ చింతల తిరుణాల సిరి బండి మహోత్సవం




**పులివెందుల మేజర్ న్యూస్:**పులివెందుల మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామ సమీపంలో ఉన్న గంగమ్మ చింతల లోని గంగమ్మ తిరుణాల ను గ్రామస్తుల ఆధ్వర్యంలో కన్నుల పండుగ గా నిర్వహించారు. గంగమ్మ తిరుణాల మహోత్సవం సందర్భంగా గ్రామస్తుల ఏర్పాటు చేసిన సిరిబండి మహోత్సవం కార్యక్రమానికి తుమ్మలపల్లి గ్రామంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి సిరి బండి కార్యక్రమం మహోత్సవాన్ని ప్రారంభించారు. తుమ్మల పల్లె గ్రామం నుంచి గంగమ్మ చింతల వరకు సిరిబండి నీ తీసుకెళ్లారు అక్కడ గంగమ్మకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. గంగమ్మ తిరుణాల సిరిబండి మహోత్సవానికి పులివెందుల తొండూరు మండలాలనుంచే కాకా నియోజవర్గంలోని పలు గ్రామాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

# శ్రీ గాడిచర్ల గ్రంధాలయానికి మోక్షం ఎప్పుడు వస్తుందో!



**కడప టౌన్, మేజర్ న్యూస్:** టిడిపి ప్రభుత్వంలో 2018 వ సంవత్సరంలో జంబాపురం వెంకట రమణ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ చైర్మన్,ముఖ్య అతిథులు. సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,వ్యవసాయ శాఖ మంత్రి, గంటా శ్రీనివాసరావు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రారంభోత్సవానికి హాజరయ్యారని మైనార్టీ రైట్స్ ఫోరం అధ్యక్షులు షేక్ దస్తగిరి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వీరితోపాటు చదివిరాళ్ల ఆదినారాయణ రెడ్డి. పశుసంవర్ధక శాఖ, మంత్రి. జిల్లా గ్రంథాలయం, విగ్రహ ప్రతిష్ట చేసి, పనులు ప్రారంభించారు. కానీ ఇప్పుడు అక్కడ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా తయారయింది. దయచేసి ప్రభుత్వం చొరవ తీసుకొని పనులు వెంటనే ప్రారంభించాలి. అని కడప ప్రజలు మరియు మైనారిటీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి కోరుకుంటున్నారు. ప్రస్తుతం జిల్లా గ్రంథాలయము అద్దె భవనంలో నడుస్తుంది. చాలా మంది నగర ప్రజలకు ఎక్కడ ఉందో తెలియదు. కోట్ల ప్రజాధనం నిరుపయోగంగా కానీయకుండా కాపాడాలి.

# ఆశాజనకంగా లేని బడ్జెట్ : వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి




**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా లేదని వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సాధారణంగా బడ్జెట్ ప్రవేశ పెడితే ఏ రాష్ట్ర ప్రజలైన సంక్షేమం, అభివృద్ధి, ధరల తగ్గింపు, నూతన చట్టాల వంటివి ఆశిస్తారని కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కోతలు, వాతలు, కూతలే వున్నాయని విమర్శించారు. ఈ బడ్జెట్ లో సామాజిక ఫించన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి పథకాలలో కోతలు విధించారని తెలిపారు. అదేవిధంగా త్వరలో విద్యుత్ బిల్లులతో పాటు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, ఇంటి పన్ను, నీటి పన్ను, పెట్రోల్, డీజిల్, మద్యం ధరలు కూడా పెరగనున్నాయని వివరించారు. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపిన విధంగా సూపర్ సిక్స్ పథకాలు పూర్తి ఎక్కడ చేశారని ప్రశ్నించారు. మహాశక్తి, నిరుద్యోగ భృతి అమలు చేయలేదని, దానికి ప్రత్యామ్నాయంగా చెప్పిన పి4 కానీ, ఉద్యోగ కల్పన కానీ, స్కిల్ డెవలప్మెంట్ బోర్డుకు అనుసంధానం చేసి ఉద్యోగ కల్పన కానీ చేయ లేదన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ 2 సంవత్సరాలకు 10,000 రూపాయలే అందించారని, మద్దతు ధర, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఊసేలేదన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్ అటకెక్కించారని విమర్శించారు. కూటమి పాలనలో రాష్ట్ర వృద్ధిరేటు 11 శాతం పెరిగిందని ముఖ్యమంత్రి తెలిపారని, కానీ పన్నులు మాత్రం 2 శాతమే పెరగడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో చేయబోయే అప్పులు తప్పా మరోక అంశం వుంటే విమర్శలు చేసే వైసీపీ నాయకులకు కానీ, మేధావులు కానీ చేసే విమర్శలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. అమరావతి, పోలవరం చంద్రబాబు జెబులు నింపేవే అని విమర్శించారు. ఈ కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో కూడా ప్రజల కోసం ఇచ్చిన హామీలు పూర్తి చేయలేదని స్పష్టం చేశారు. ఒకవేళ భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాను రాష్ట్రంలోనే వుండనని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి బస్టాండు నిర్మాణంపై అసెంబ్లీలో చేసిన వ్యక్తులపై ఆయన ఘాటుగా స్పందించారు. వైసిపి పాలనలో ఐదున్నరకోట్లతో బస్టాండ్ నిర్మాణం పూర్తి చేశామని కేవలం బస్సు రాకపోకలు దొరకడం లేదని తెలిపారు. రోడ్డుకు ఒకవైపు ఉన్న కాలువపై కల్వర్టు నిర్మిస్తే బస్సు రాకపోలో పోకలు ప్రారంభం అవుతాయన్నారు కానీ ఎమ్మెల్యే వరద బస్టాండ్ అసంపూర్తిగా ఉందని నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరడంలో ఆంతర్యమేమని ప్రశ్నించారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే వరద ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, రాగుల శాంతి, మాజీ కౌన్సిలర్ పిట్టా భద్రమ్మ, మండల వైసీపీ కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, రాజుపాలెం మండల వైసీపీ కన్వీనర్ బాణా వెంకట కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామలక్షమ్మను పరామర్శించిన రెడ్యం

**-సరైన వైద్యం అందించాలని వైద్యుడికి విజ్ఞప్తి**
**-వైసిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి..**

**కడప మేజర్ న్యూస్:** వేంపల్లె మండలం ముత్తుకూరుకు చెందిన వైయస్సార్సీపి నేత తుపాకుల పోలీస్ గంగిరెడ్డి తల్లి, తుపాకుల రామలక్షమ్మ గుండె సంబంధిత వ్యాధితో కడప నగరంలోని సన్‌రైస్ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న సందర్భంగా, ఈ విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి సోమవారం సాయంత్రం ఆసుపత్రికి వెళ్లి రామలక్షమ్మను పరామర్శించారు, కుటుంబ సభ్యులను కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు, అనంతరం సంబంధిత గుండె వైద్య నిపుణుడు డా. వంశీధర్‌తో మాట్లాడి రామలక్షమ్మకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కోరారు, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు, ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ రామలక్షమ్మ త్వరితగతిన కోలుకొని



సుఖసంతోషాలతో కుటుంబ సభ్యుల మధ్య ఉండాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు..

# మున్సిపల్ కార్యాలయం వద్ద శ్రీరాములపేట ప్రజల ఆందోళన



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్** :శ్రీరాములపేటలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా జేసీబీలతో ఆక్రమణలు తొలగించడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీపీవో చంద్రమోహన్ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ఆధ్వర్యంలో ప్రజలు మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. హుటాహుటిన ఆక్రమణలు తొలగించడంతో ప్రజలు దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయారు. అనంతరం వారాల తరబడి పనులు ప్రారంభించకపోవడంతో ప్రజలు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలకృత్యాల కోసం మహిళలు సులభ్ కాంప్లెక్స్‌లకు వెళ్లాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. ఇళ్లలోకి పందులు, విషపురుగులు చేరుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఇర్ఫాన్ బాషా ప్రజల తరఫున అధికారులను నిలదీశారు. ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక టౌన్ ప్లానింగ్ మరియు సచివాలయ అధికారులు అక్కడి నుంచి జారుకున్న పరిస్థితి నెలకొంది. ప్రజల సమస్యలపై స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా బాధ్యత తప్పించుకోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రజలను తీవ్ర అసౌకర్యానికి గురిచేసిన టౌన్ ప్లానింగ్ అధికారి చంద్రమోహన్ అలాగే సంబంధిత సచివాలయ సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రజలతో కలిసి ఇర్ఫాన్ బాషా నేరుగా కమిషనర్‌ను కలిసి సమస్యలను వివరించారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకొని తక్షణమే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రేపే ప్రదేశాన్ని పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు.

**CHANGE OF NAME**

SHAIK SHANAWAZ BASHA, S/o. SHAIK ABDUL GANI, residing at D.No. 7-1552, B.D. Colony, Kalikiri(M), Annamayya District, A.P-517234 and his name has been changed to SHAIK SHANAWAZ BASHA (New Name) previously called SAHIK SHANAWAZ BASHA (Old Name).

## అంగరంగ వైభవంగా శ్రీ ప్రసన్న పార్వతీ సమేత సోమేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి మండలం కలికిరి పట్టణంలో వెలసిన శ్రీ ప్రసన్న పార్వతి సమేత సోమేశ్వరస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.మహాశివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని అన్ని శివాలయాలలో వైభవంగా స్వామి వారికి అభిషేకాలు కళ్యాణోత్సవాలునిర్వహించారు. ముఖ్యంగా కలికిరి పట్టణంలో గల శ్రీ ప్రసన్న పార్వతి సమేత సోమేశ్వరస్వామి ఆలయం, గుట్టపాలెం పంచాయతీ కే బర్నేపల్లి వద్ద పూలకొండలో వెలిసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున



స్వామి ఆలయం, మేడికుర్తి కస్బాలో అగస్తీశ్వర ఆలయాలలో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, ఆదివారం రాత్రి జాగారం నిర్వహించి, శ్రీ ప్రసన్న పార్వతీ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలోశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాలలో కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా మంగళ హారతి తీర్థప్రసాదాలు అందించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం చారు. అలాగే బహుద నది ఒడ్డున వెలసిన ఆగస్తీశ్వర దేవాలయం నందు రుద్రాభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమానికిభక్తులుఅధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుడి ఆశీర్వాదాలు పొందారు.

## గ్రామీణ జీవిత బీమా లక్ష్యాల సాధనకు కృషి చేయండి

- బీమా సంకల్ప్ 3.0 విజయానికి ఇంటింటి ప్రచారం అవసరం
- ప్రొద్దుటూరు పోస్టల్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్..



**వల్లూరు మేజర్న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రతి కుటుంబానికి గ్రామీణ తపాలా జీవిత బీమా చేరేలా చర్యలు తీసుకోవాలని ప్రొద్దుటూరు పోస్టల్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్ అన్నారు, సోమవారం మండల పరిధిలో వల్లూరులోని స్థానిక తపాలా కార్యాలయంలో బ్రాంచ్ పోస్ట్మాస్టర్లతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆర్థిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఇండియా పోస్ట్ ద్వారా గ్రామీణ తపాలా జీవిత బీమా (ఆర్ పి ఎల్ ఐ) పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు, గత కొన్ని సంవత్సరాలుగా ఈ బీమా పథకం గురించి మరింత విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు, తన పదవీకాలంలో బీమా సంకల్ప్ 3.0 లక్ష్యాలను విజయవంతంగా సాధించాలని సూచిస్తూ, ప్రతి బ్రాంచ్ పోస్ట్మాస్టర్ ఇంటింటికి వెళ్లి ప్రజలకు బీమా ప్రయోజనాలను వివరించాలని ఆదేశించారు, గ్రామీణ కుటుంబాలు ఈ బీమా పొందితే వారి భవిష్యత్కు పోస్టల్ శాఖ భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు, అలాగే ఈనెల 18, 19, 20 తేదీల్లో బీమా సంకల్ప్ 3.0 కార్యక్రమంలో భాగంగా గ్రామీణ తపాలా జీవిత బీమాతో పాటు పరిసర ప్రాంతాల్లో నివసించే గ్రాడ్యుయేట్లు, ఉద్యోగులను కలిసి పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పిఎల్ ఐ )లో చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు, బీమా ద్వారా లభించే ప్రయోజనాలను సమగ్రంగా వివరించి లక్ష్యాలను సాధించాలన్నారు, ఈ సమావేశంలో సబ్డివిజనల్ ఇన్స్పెక్టర్ సుశీల్ కుమార్, ఎంఎల్ఓలు బాబుద్దీన్, జయన్న, స్థానిక పోస్ట్మాస్టర్ రుక్మణరావు, బ్రాంచ్ పోస్ట్మాస్టర్లు మరియు జీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు..



## అలుపెరగని ప్రజాసేవకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా

- ప్రజా సమస్యల పరిష్కారంపైనే ఆయన ధ్యాస
- ఆయన పనితీరుపై ఫిదా అవుతున్న ప్రజలు

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంతోనే సేద తీరుతూ,అలుపెరగని ప్రజా సేవకుడిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా గుర్తింపు తెచ్చుకున్నారు. అభివృద్ధి,సంక్షేమం పరుగులు పెట్టించడంలోనే ఆయన సంతోషం వెతుకు తారు. తనను నమ్మి గెలిపించిన ప్రజలకు అనుక్షణం ఎలా ఉపయోగపడ్డానన్న తలంపే ఆయన్ను ఉన్నత నాయకుడిగా నిలబెడుతోంది.మూడు రోజుల అసెంబ్లీ సమావేశాల విరామంతో సొంత నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్యే షాజహాన్ అనుక్షణం ప్రజలతోనే,ప్రజల మధ్యనే గడుపుతున్నారు. తేదీ, రోజు మారవచ్చేమో కానీ ఆయన పనివిధానంలో మార్పు రాదు.అది బహుశా ఆయనకు దేవుడిచ్చిన వరమనే చెప్పొచ్చు.ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శైవ క్షేత్రాలకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులతో కలసి వేడుకగా ఆలయాలు సందర్శించారు.సోమవారం ఉదయమే స్వగృహంలో గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే షాజహాన్ కొంత సమయం కేటాయించు కొని పొన్నేటిపాళ్యం పంచాయతీకి సంబంధించి మరియు పుంగనూరు పట్టణం సంబంధించి లబ్ధిదారులకు దాదాపు రూ.2,50,000 సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.అంతేకాక ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరిన ఎమ్మెల్యే తన ట్రేడ్ మార్క్ పాలనతో తన గ్రాఫ్ ని



ఎవరికీ అందనంత ఎత్తులో నిలుపుతూ మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు.ఈ కార్యక్రమంలో శ్రీప్రసన్నవెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నవీన్ చౌదరి,టిడిపి సీనియర్ నాయకులు గంగారపురామ్మూర్తినాయుడు,శ్రీరామసహదేవ నాయుడు, జెసిబివేణు,పులి మహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి

- వరుసగా మూడవసారి ఓవరాల్ ఛాంపియన్ షిప్గా కడప

**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** ఈ నెల 14 మరియు 15 తేదీలలో నంద్యాలలోని ఎఫ్ ఎన్ ఫంక్షన్ హాల్లో రాయలసీమ స్థాయి టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు ఎంతో ఘనంగా నిర్వహించారు. రాయలసీమ పరిధిలోని పలు జిల్లాల నుండి సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ ప్రతిష్టాత్మక పోటీలను రాష్ట్ర టీడీపీ నాయకులు ఎన్ ఎం డి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో తైక్వాండో రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అచ్చం నాయుడు తదితరులు పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. యువత క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని వారు ఆకాంక్షించారు.పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన కడప జిల్లా క్రీడాకారులు జట్టు విభాగంలో అత్యధిక పాయింట్లు సాధించి ఓవరాల్ ఛాంపియన్స్గా నిలిచారు. క్యోరుగు మరియు




పూమ్సే విభాగాల్లో కడప జిల్లా ఆటగాళ్లు విశేష ప్రతిభకనబరిచి బంగారు,వెండి, కాంస్య పతకాలను సాధించారు.ఈ సందర్భంగా కడప జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి మాస్టర్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ గతమూడు సంవత్సరాలుగా వరుసగా ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. క్రీడాకారుల కఠిన సాధన, కోచ్ల మార్గదర్శకత్వం ,తల్లిదండ్రుల నిరంతర సహకారం ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.అలాగే కడప జిల్లా తైక్వాండో అసోసియేషన్ తరఫున పోటీలలో పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి, వారి తల్లిదండ్రులకు సహకరించిన ప్రతిఒక్కరికీహృదయపూర్వకధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా కడప జిల్లా మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** అర్హత కలిగి, అవసరమైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన 34 మంది లబ్ధిదారులకు 59.46 లక్షల రూపాయల 23 వ విడత ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్రంలో ప్రజలెవరూ వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడకూడదన్న సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం మేరకు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎల్ఓసి లు అందిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలబడుతుందని వివరించారు.ప్రజలఆరోగ్యసంరక్షణేధ్యేయంగాకూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కడప జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు, కౌన్సిలర్ గాజుల శివజ్యోతి, అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, కౌన్సిలర్ కమాల్ బాషా, జనసేన శివ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు



**వేంపల్లె మేజర్న్యూస్:** సామాజిక సేవా కార్యక్రమాల్లో ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగం 14 విద్యార్థులు పాల్గొన్నట్లు అధికారి డా.జీ.తిరుపతి అన్నారు. సోమవారం గండిక్షేత్రం వీరాంజనేయ స్వామి దర్శనార్థం విచ్చేయు భక్తులకు సేవలు అందించారు. వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం అయ్యేలా చూస్తూ క్యూలైన్ లలో క్రమబద్ధీకరణ చేశారు. తీర్థ ప్రసాదాల వితరణలో తమవంతు సాయాన్ని అందించారు. అలాగే భోజన సమయంలో సేవలు అందజేశారు. వీరి పట్ల ఆలయ అధికారులు అభినందించారు.

## లయోలా డిగ్రీ కాలేజ్ హాలో పులివెందుల స్కాట్ విద్యార్థుల సేవా భావం

**పులివెందుల మేజర్న్యూస్:** పులివెందులలోని స్కాట్ కు చెందిన లయోలా డిగ్రీ కాలేజ్ మొదటి సంవత్సరం స్కాట్ విద్యార్థులు ప్రజాసేవలో తమ బాధ్యతను మరోసారి చాటుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ జోజి రెడ్డి అనుమతితో, పులివెందుల అర్బన్ సిఐ సీతారాం రెడ్డి పిలుపు మేరకు విద్యార్థులు కృష్ణంగారి పల్లె సమీపంలోని గంగమ్మ చింతలలోని గంగమ్మ తిరుణాల వద్ద నిర్వహించిన తిరునాళ్లలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్కాట్ విద్యార్థులు భక్తులకు మార్గదర్శనం చేయడం, క్యూలైన్ల నిర్వహణలో సహకరించడం, ప్రజలకు అవసరమైన సమాచారం అందించడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వారి క్రమశిక్షణ, సేవాభావం మరియు బాధ్యతాయుత ప్రవర్తన ప్రజల ప్రశంసలను అందుకుంది.ఈ సేవా కార్యక్రమాన్ని స్కాట్ కోఆర్డినేటర్ సాయి నరేంద్ర కుమార్ రెడ్డి పర్యవేక్షించగా, ప్రిన్సిపల్ జోజిరెడ్డి విద్యార్థుల సేవా స్ఫూర్తిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు మరియు సేవా దృక్పథాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా లయోలా స్కాట్ విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలిచారు.



# సంగమేశ్వర స్వామి వారి వైభవంగా శివరాత్రి బ్రహ్మ రథోత్సవం



**పెద్దతిప్పసముద్రం,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం పెద్ద తిప్ప సముద్రం మండలం లోని టి సదుం గ్రామపంచాయతీ పాపాగ్ని కషావతి నది సంగమం వద్ద వెలిసిన శ్రీ శివ పంచాయతీ క్షేత్రం నందు శ్రీ పరశురామ శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవం వైభవంగా జరిగింది.సోమవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి విశేష పూజలు రుద్రాభిషేకాలు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ లోకాయుక్త (ఆంధ్ర ప్రదేశ్) జస్టిస్ పి లక్ష్మణ్ రెడ్డి. తంళ్లలపల్లి మాజీ శాసనసభ్యులు మరియు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జి శంకర్‌యాదవ్ హాజరయ్యారు.పూజాకార్యక్రమాలలో పాల్గొని అనంతరం సంగమేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను తేరు వద్దకుఊరేగింపుగావెళ్లిబ్రహ్మరథోత్సవ కార్యక్రమం భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్ర నుంచి అదే విధంగా వివిధ మండలాల తోపాటు పలు గ్రామ ప్రజలు అధికసంఖ్యలోపాల్గొన్నారు ఈ వేడుకలకు హాజరైన భక్తులకుతీర్థప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి శ్రీనాథ్ రెడ్డి. టిడిపి మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి.బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్. శివన్న. మాజీ జడ్పిటిసి గూటంఈశ్వరప్ప. మాజీసర్పంచ్ రమణ.శివనంద.కుడుము శ్రీనివాసులు. దేవరింటి కుమార్. శ్రీనాథ నాయుడు. కనకంటి ప్రసాద్. కుడుము శరత్.రాజాచాపన.ప్రకాష్ కురవ. సురేంద్రబాబు. టిడిపి కార్యకర్తలు. ప్రజలు పాల్గొన్నారు.



# కృషి విజ్ఞాన కేంద్రంలో పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణా కార్యక్రమం

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** ఉటుకూరు: కృషి విజ్ఞాన కేంద్రం, ఉటుకూరు ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పెంపకంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం విజయవం తంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రైతులు, మహిళా సంఘాల సభ్యులుఅధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర సమన్వయకర్త డా. కే. అంకయ్య కుమార్ మాట్లాడుతూ, కెవికె ద్వారా అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకుని, శిక్షణ అనంతరం ఆసక్తితో వాటిని ఆచరణలో పెట్టాలని కోరారు. పెరటి కోళ్ల పెంపకం ద్వారా కుటుంబాలకు పోషకాహారం లభించడమే కాకుండా, అదనపు ఆదాయం కూడా సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార భద్రతకు ఇది దోహదపడుతుందని ఆయన నొక్కి చెప్పారు.పశు విజ్ఞాన శాస్త్రవేత్త డా. సురేష్ కుమార్ రెడ్డి పెరటి కోళ్లలో కనిపించే ప్రధాన వ్యాధులు, వాటి నివారణ చర్యలు, టీకాల ప్రాముఖ్యత మరియు సమర్థవంతమైన యాజమాన్య పద్ధతులపై సమగ్రంగా వివరించారు. మహిళా రైతులు కోళ్ల పెంపకాన్ని ఒక స్థిరమైన ఉపాధి మార్గంగా స్వీకరించాలని సూచించారు.పశు విజ్ఞానశాస్త్రవేత్త డా. శివ ప్రసాద్ కోళ్ల పెంపకంలో మార్కెటింగ్ అవకాశాలు, దాణా తయారీ విధానాలుఖర్చు తగ్గించే మార్గాలపై అవగాహన కల్పించారు. డిపిఎం, డిఆర్‌డిఏ డా. నాగరాజు పెరటి కోళ్ల పెంపకంలో పాటించాల్సిన మెలకువలను పంచుకున్నారు. పశు వైద్యులు డా. శివరామి రెడ్డి కోళ్లలో సంక్రమించే రోగాలు, వాటి నివారణ చర్యలు శుభ్రత ప్రాముఖ్యత గురించివివరించారు. ఈకార్యక్రమంలోశాస్త్ర వేత్త లుడా.ప్రశాంతి, డా.శిల్పకళ,డా.సాయి మహేశ్వరీ, డా. మహేష్ బాబు, డా. మానస పాల్గొని రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమం ముగింపులో రైతులు శిక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.



# వీఎల్ఎస్ఐ చిప్ డిజైన్ శిక్షణతో ఉపాధి అవకాశాలు పుష్కలం

**– మిట్స్ యూనివర్శిటీ విద్యార్థులకు అతిథి ఉపన్యాసం**



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మరియు స్కిల్ డెవలప్మెంట్ సెల్ విభాగం వారు మిట్స్ ఐ.ఈ.టీ.ఈ స్టూడెంట్ చాప్టర్ వారి సహకారంతో వీ.ఎల్.ఎస్.ఐ మరియు ఎలక్ట్రో మాగ్నెటిక్ అకాడెమిక్ నుండి పరిశ్రమ వరకు ప్రయాణం అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరుకు చెందిన క్వాల్‌కామ్ కంపెనీ సీనియర్ లీడ్ ఇంజనీర్ అభిషేక్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని,అనేక జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థలు చిప్ డిజైన్ కేంద్రాలను స్థాపించడం ద్వారా వీ.ఎల్.ఎస్.ఐ చిప్ డిజైన్ రంగంలో శిక్షణ పొందిన ఈసీఈ విద్యార్థులకు అధిక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు.అకాడెమిక్ స్థాయిలో అభ్యసించే సి.మాస్ సెమీకండక్టర్ సాంకేతికత,డిజిటల్ ఎలక్ట్రానిక్స్,సెమీకండక్టర్ తయారీ ప్రక్రియ, మ్యాక్స్‌వెల్ సమీకరణాలు,ప్రసార రేఖలు మరియు తరంగ ప్రసరణ వంటి ప్రాథమిక అంశాలు పరిశ్రమలో ఎంత ముఖ్యమో వివరించారు.విద్యుత్ క్షేత్రం మరియు అయస్కాంత క్షేత్రం ప్రయాణించే తరంగాలు ద్వారా యాంటెన్నా రూపకల్పన వంటి ప్రాజెక్టులపై ప్రయోగాత్మక అనుభవం పెంపొందించుకోవచ్చని తెలిపారు.రేడియో ఫ్రీక్వెన్సీ మరియు మైక్రోవేవ్ రూపకల్పన,చిప్ ధృవీకరణ వంటి ఆధునిక రంగాల్లో నైపుణ్యాభివృద్ధి ద్వారా మెరుగైన కెరీర్ అవకాశాలు సాధ్యమవుతాయన్నారు.చిప్ డిజైన్ నైపుణ్యం కలిగిన ఇంజినీర్లకు పరిశ్రమల్లో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉండటంతో పాటు, భవిష్యత్తుసాంకేతికఅభివృద్ధిలోఇవి మరింత కీలకంగా మారనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ ఎస్.రాజశేఖరన్,కో – ఆర్డినేటర్ వి.ఎస్ ప్రశాంత్,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ వైష్ణవి స్కూల్ విద్యార్థులకు "సౌత్ ఇండియా" గుర్తింపు

**హ్యాండ్ రైటింగ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు**



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వైష్ణవి హైస్కూల్ విద్యార్థులు ప్రతిష్టాత్మక అక్షర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ నిర్వహించిన పోటీల్లో వీరు సౌత్ ఇండియా బెస్ట్ హ్యాండ్ రైటింగ్ ప్రతిభ కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారు.హైదరాబాద్ లో వైభవంగా జరిగిన ఈ అవార్డుల ప్రధానోత్సవంలో తెలంగాణ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎడ్యుకేషనల్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ (రిటైర్డ్ ఐఏఎస్) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థుల చేతిరాతను చూసి ముఖ్య అతిథులు ముగ్ధులై వారు విజేతలకు స్వయంగా అవార్డులను అందజేసి అభినందించారు. అవార్డులు అందుకున్న ప్రతిభావంతులు సాయితేజ, నిషిత రెడ్డి, హస్మిత రెడ్డి, ఆర్యన్ రెడ్డి, రిషి, తనుశ్రీ, అనీష్, అమృత,మాధవి లత, శ్రీనిధి.దక్షిణ భారతదేశ స్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరచడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్. ఆర్. వి. రామకృష్ణ స్పందిస్తూ మా పాఠశాల విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధించడంలో ఎప్పుడు ముందు వరుసలో ఉంటారని, అలా విద్యార్థులను తీర్చిదిద్దే బాటలో పాఠశాల ఎప్పుడు ముందుంటుందని ఆయనతెలిపారు.అలాగేపాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి అక్షరం అందంగా ఉంటేనే భావం స్పష్టంగా చెప్పగలము అన్నారు. చేతిరాత భవిష్యత్తుకు బాట అనే సూత్రాన్ని తమ విద్యార్థులు ఎప్పుడు పాటిస్తారని, ఇంకా మరిన్ని విజయాలు చేకూర్చే విధంగా తమ విద్యార్థులను తయారు చేస్తామని తెలియజేశారు. ప్రతిభ కన బరిచిన విద్యార్థులను స్కూల్ ఇన్చార్జి కేశవరా యుడు, వైస్ ప్రిన్సిపాల్‌నమిత,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరుప్రశంసించారు.డిజిటల్‌యుగం లోనూ చేతిరాతకుఉన్నప్రాధాన్యతనుగుర్తించి, విద్యార్థు లను తీర్చిదిద్దినపాఠశాలయాజమాన్యాన్ని ఉపాధ్యాయులను తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

# వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** మల్లయ్యకొండలో ఆదివారం ఉదయం సుప్రభాత సేవ అనంతరం ప్రత్యేక పూజలు, పుష్పాలంకరణ అనంతరం భక్తులకు దర్శనమిచ్చి పూజలు అందుకున్నాడు.రాత్రి మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి అనంతరం స్వామివారి సింహ వాహనంపై అశేష ప్రజానీకం తో ఊరేగింపు కార్యక్రమం ఆలయ మాడవీధుల్లో మల్లయ్య దారుల డమరుకుల వైద్యం, మంగళ వాయిద్యాలు, శివమాల భక్తులు, చెక్కభజనలు, కోలాటాలు,శివనామ స్మరణల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం కళ్యాణ కట్ట వద్ద స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు సాంప్రదాయ బద్ధంగా మంత్రోచ్చారణల మధ్య అశేష జనవాహిని వీక్షిస్తుండగా కన్నుల పండుగగా ఈవో ముని రాజా ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి భక్తాదులు చదివింపులు కార్యక్రమం జరిగింది. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో దంపతులు,వేలాదిగా భక్తజన సందోహం పాల్గొన్నారు.

# డిక్షన్ ఎస్సారైటీ మధ్య ఎంఓయు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయిరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి, కడప డిక్షన్ కంపెనీ జనరల్ మేనేజర్ కే.నానాజీ మధ్య సోమవారం ఇండస్ట్రీ రంగంలో ప్రొడక్షన్ క్వాలిటీస్ మరియు ఇన్స్ట్రుమెంట్స్ విషయంలో విద్యార్థులకు నాలెడ్జ్ ను కలిగించే విధంగా ఒక అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ ఎంఓయు తమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ సాధనలో చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. ఎంఓయు పట్ల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వెంకటేశ్వర రెడ్డి, డిప్లొమా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్న సురేష్ బాబు, హెచ్ఓడిలు,టీపీఓ డాక్టర్ ముస్తఫా హర్షం వ్యక్తం చేశారు.

# ఆసుపత్రిలో మౌలిక వసతులు మెరుగుపర్చండి

**– బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుష్మా**

**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుష్మా అన్నారు. సోమవారం జనతా వారధి కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టరేట్ ప్రజా పరిష్కార వేదికలో డీఆర్ఓ విశ్వేశ్వర నాయుడు కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేంపల్లె పంచాయతీ పరిధిలో దాదాపు 50 వేల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారని, దీంతో పాటు చుట్టు ఉన్న మండలాల గ్రామాలకు కేంద్ర బింధువుగా వేంపల్లె పట్టణం ఉందని, వివిధ ఆరోగ్య సమస్యలపై ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సరైన మౌలిక వసతులు లేక ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉందన్నారు. పలు విషయాలపై ప్రభుత్వం చొరవ చూపి వెంటనే పరిష్కార మార్గం చూపాలని డీఆర్ఓ కీ ఆమె విన్నవించారు. దీంతో స్పందించిన ఆయన త్వరలోనే వీటి పరిష్కారానికి చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారన్నారు.



## శ్రీ బాల త్రిపుర సుందరి దేవి శ్రీ రామలింగేశ్వర స్వామి శివాలయాన్ని దర్శించుకున్న మాజీ ప్రభుత్వ సలహాదారుల దంపతులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్** :పోరుమామిళ్లలోని అతి పురాతన శివాలయం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామిని మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి సతీమణి సురేఖ మరియు మాజీ జెడ్పిటిసి శారదమ్మలు దర్శించుకున్నారు. వారిని ఆలయ కమిటీ వారు సన్మానం చేశారు.ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో విశిష్టత కలిగిన ఈ శివాలయం మా పూర్వీకుల నుండిఎంతో నిత్య పూజ నైవేద్య కార్యక్రమాలు జరుగుతున్నాయని, కార్తీక మాసంలో మరియు శివరాత్రి పండుగ రోజున వేలాదిమంది భక్తులు స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందడం జరుగుతున్నది. ప్రస్తుతం కీ“శే“లు సింగల్ రెడ్డి. ఓబుల్ రెడ్డి వారసులుగా కత్తెరగండ్ల సత్యనారాయణ రెడ్డి ధర్మకర్తగా నిర్వహిస్తున్న ఈ దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ ఉంది. అర్ధరాత్రి నుండి తెల్లవారుజామున వరకు జరిగిన లింగోద్భవ కార్యక్రమంలో నాగార్జున రెడ్డి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ



**పెండ్లిమర్రి మేజర్ న్యూస్** :
అన్నం ,““పరబ్రహ్మ స్వరూపం“ అనేది లోకోక్తి.. ఆకలితో ఉన్నవాడికి “అన్నం“ పరబ్రహ్మ స్వరూపమే. అలాంటి వారి ఆకలి తీర్చడానికి ఎందరో సేవా తత్పరతతో ముందుకు రావడం అభినందనీయం... మహాశివరాత్రి సందర్భంగా చివరి రోజు అయిన సోమవారం నాడు ఉదయం పోలతల క్షేత్రం నుండి క్రిందికి దిగివస్తున్న భక్తులకు మండలంలోని వెల్లటూరు ఆంజ నేయస్వామి గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఆనవాయితీ ప్రకారం ఈ సంవత్సరం కూడా ఆ మహా శివుని అనుగ్రహంతో రెడ్డిపల్లి, పాత, కొత్త గిరియపల్లి,, గోపులాపురం. చుట్టుపక్క ప్రాంతాలకు సంబం ధించిన దాతల సహకారంతో తెల్లవారు ఝామున నాలుగు నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చటం విశేషం... ఇక్కడ భోజనం చేసిన భక్తులలో కొద్దిమంది మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దర్శనం చేసుకుని వస్తున్న మేము ఇక్కడ ఆగి భోంచేసి వెళ్తున్నామని ఇక్కడ చేసిన వంటలు అద్భుతంగా రుచికరంగా ఉంటాయని తృప్తిగా భోంచేసి వెళ్తామని చెప్పడం, కార్యక్రమానికి సహకరిస్తున్న అన్నదాతలు ఆ శివయ్య ఆశీస్సులతో పది కాలాలపాటుచల్లగాఉండాలని అన్నదాతసుఖీభవఅంటూదీవించటం గమనార్హం....



# నులిపురుగులను నివారిద్దాం



**దువ్వూరు, మేజర్ న్యూస్ :**
దువ్వూరు మండల పరిధిలోని అన్ని గ్రామలలోని అంగనవాడి పాఠశాలలు అన్ని ప్రభుత్వ మరియు ప్రయివేట్ పాఠశాలలు మరియు కాలేజీ ల నందు నేడు మంగళవారం ఒక సంవత్సరము నుండి 19 సంవత్సరాల వయసు వున్న వారి అందరికి నులి పురుగు ల నివారణకు ఆల్బెండజోలుమాత్రలు వేయబడునుఅని డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. ప్రభుత్వం వారు ప్రతి అరునెలలకు ఒక సారి ఈ మాత్రలను పిల్లలకు ఉచితముగా ఇస్తారు. కావున తల్లి తండ్రులు వారి పిల్లలకు స్కూల్స్ నందు మాత్రలు వేపించవలసినదిగా దువ్వూరు డాక్టర్ సురేష్ బాబు సూచించారు

# దేవా మహేశ్వరా నీ చెంత ఇంత నిర్లక్ష్యమేలయ్యా?

### హత్యారాల శివరాత్రి వేడుకల్లో అడుగడునా నిర్లక్ష్యం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్** :
ఫిబ్రవరి 15న ఆదివారం శ్రీ మహా శివరాత్రి పురస్క రించుకొని రాజంపేట హత్యరాలలో కమనీయమైన శివపార్వతుల కళ్యాణంలో భక్తులకు చిరిగిన పట్టలు మురికిమయమైన బొందల పట్టలపై కూర్చోలేమని భక్తుల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ఈ ఏడు శివరాత్రి వేడుకల ఏర్పాట్లలో పాలకమండలి ఫెయిల్యూర్ నిన్న భక్తులకు నాసిరకం లడ్డు పోలి గ్రామస్తుల సాంగ్యం వివాదం,బారికేడ్లు లేకుండా అడ్డదిడ్డంగా దర్శన ఏర్పాట్లు, అధికారుల, రాజకీయ నాయకుల నిర్లక్ష్యమా అని సామాన్యులు ఆవేదన చెందుతున్నారు. 100 రూపాయల ప్రత్యేక దర్శనం అని చెప్పి, పలుకు బడి నాయకులు, అధికారులు అడ్డు అదుపు లేకుండా పోయిందని రైల్వే కోడూరు నియోజకవర్గంలోని భక్తులు ఆవేదన చెందారు. అదే విధంగా, భక్తులకు చిరిగిన పట్టలు భక్తులపై ఇంతటి నిర్లక్ష్యమేలా , వీటిన్నింటికి ఎవరూ కారకులు దేవా మహేశ్వరా నీ సన్నిధిలో ఎన్నడూ లేనివిధంగా ఇప్పుడు జరుగుతున్నవి.ఎక్కడంటే అక్కడ గేటు రూపంలో అడ్డగోలుగా సామాన్య ప్రజలు నుండి డబ్బులు దోచుకుంటున్నారని వాహనదారులు విలపిస్తున్నారు.అడిగేవారు లేరనా? మమ్మల్ని ఎవరేం చేస్తారన్న అహంకారమా? ఈ సమస్యకు శివయ్యా,ఇక నీవే దిక్కు అని కోరారు. నీ ఆలయ మర్యాదను నీవే రక్షించు కోవయ్యా. ఎవరి ఇష్టం వారిదా అన్న చందంగా లేక భక్తుల విశ్వాసం మీద వ్యాపారమాదేవాలయం అంటే భక్తికి నిలయం అని కానీ ఇక్కడ పరిస్థితి చూస్తే భక్తుల సహనానికి పరీక్షగా మారింది అంటున్నారు స్థానికులు. ఉచిత దర్శనం పేరుకు మాత్రమే అని 5 గంటల పాటు క్యూ లైన్‌లో వేచి ఉన్న భక్తులకు నూరు రూపాయల ప్రత్యేక దర్శనం అని కేవలం 2 గంటల్లో దర్శనం అని ఇది సేవా ధర్మమా, లేక డబ్బు ఉన్నవారికే దేవుడా అని రాజికీయ నాయకులకు, అధికారులకు,వారి కుటుంబ సభ్యులకు లేకుండా,సామాన్యప్రజలకుఉచిత, 100 రూపాయల టిక్కెట్ పెట్టి గంటల తరబడి చిన్న పిల్లలతో వచ్చిన కుటుంబాలు గంటల తరబడి నిలబడి అలసిపోయి, చివరికి క్యూ లైన్ గేట్లు దాటి వెనుతిరిగి వెళ్లిపోతున్న దృశ్యాలు హృదయ





విదారకం, స్పృహ కోల్పోయిన వారెందరో వున్నారు. ప్రసాదం పేరుతో అధిక వసూళ్లు2 లడ్డూలు 50,3 లడ్డూలు 100 ప్రశ్నించేవారు లేరనే ధీమాతో ఉన్న అడిగేవారు లేరు.మా ఇష్టం, మమ్మల్ని అడిగేది ఎవరు, అన్న ధోరణి ఉందని భక్తుల వాదన. దేవాలయం అనేది ప్రజల విశ్వాసంతో నడిచేది అని అక్కడ పారదర్శకత, న్యాయం, సమానత్వం ఉండాలని ఎవరూ పాటిస్తారు.సంబంధిత అధికారులు స్పందించాలని వారికితెలియదా,భక్తులసమస్యలు పరిష్కరించాలని వారికి తెలియదా అని, దేవుని సన్నిధిలో అందరూ సమానమే అనితెలుసుకొనేదెవరూ ,దేవుడి దర్శనం అందరికీ సమానంగా అందేలా చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజానీకం శ్రీ మహా శివరాత్రి సందర్భంగా ఆ సర్వేశ్వరుని ప్రార్థించుచున్నారు.

# ఎస్‌కెఆర్ మహిళా కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్

### పర్యావరణ పరిరక్షణకు విద్యార్థినుల మొక్కల నాటడం

**కడప మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని ఎస్.కె.ఆర్, ఎస్.కె.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈకో క్లబ్ మరియు వృక్షశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు, అధ్యాపక బృందం కలిసి కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచి, పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో పలు రకాల మొక్కలను నాటారు, కళాశాల ఆవరణను ప్లాస్టిక్ రహిత క్యాంపస్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలనినిర్ణయించారు,ఈసందర్భంగా వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పాలూరు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పెరుగుతున్న భూతాపాన్ని అరికట్టేందుకు ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు, జీవవైవిధ్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరిసామాజిక బాధ్యత అని, ప్రకృతిని రక్షించడం



ద్వారా మాత్రమే మానవ మనుగడ సురక్షితమవుతుందని ఆయన తెలిపారు, అనం తరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేముల సలీం భాష మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో చొరవ చూపి కార్యక్రమాన్నివిజయవంతంచేసిన బోటనీ విభాగం సిబ్బందివిద్యార్థినులనుప్రత్యేకంగా అభినందించారు,కార్యక్రమంలో విద్యార్థినులుపాల్గొని పర్యావరణపరిరక్షణపై తమ నిబద్ధతను చాటుకున్నారు..

# శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

### ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే ప్రజా దర్బార్





**పులివెందుల మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణదేవరాయల 556 వా జయంతి వేడుకలను పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించారు పూలంగళ్ల దగ్గర ఉన్న శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు దేశానికి చేసిన సేవలను కొనియాడారు దేశం ప్రజలందరూ ఆయనను ఇప్పటికీ గుర్తు చేసుకోవడం వల్లే శ్రీకృష్ణదేవరాయల జయంతి వర్ధంతి వేడుకలను జరుపుకుంటూ వస్తున్నారన్నారు. ప్రజలందరూ ఆయన ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో పయనించాలన్నారు. అనంతరం బాకరాపురంలోని ఆయన నివాసం వద్ద సోమవారం ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నామన్నారు ప్రజల సంక్షేమాన్ని చంద్రబాబు నాయుడు కూటమి సర్కార్ గాలికి వదిలేసిందన్నారు. రాష్ట్ర ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు రాష్ట్ర బడ్జెట్లో కూడా రాష్ట్రానికి ఒరిగింది ఏమీ లేదన్నారు. ఆడబిడ్డ నిధి తల్లికి వందనం. కార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయిస్తామని చెప్పి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడంతో పాటు రాష్ట్ర సంక్షేమాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారన్నారు ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయ న్నారు. ఈనెల 20న పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డులో ఉన్న



ఎస్సీ ఎస్ఆర్ కళ్యాణ మండపంలో బూచుపల్లి వారి దిలీప్ కుమార్ రెడ్డి వైష్ణవిల కళ్యాణ మహోత్సవానికి రావాలని నలంద పాఠశాల విద్యా సంస్థల కరస్పాండెంట్ బూచుపల్లి సోమేశ్వర్ రెడ్డి వెంకటస్వామి రెడ్డి వెంకట రామ మోహన్ రెడ్డి నిఖిలేశ్వర్ రెడ్డిలు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డినీ కలిసి పెళ్లి పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతురు రసూల్ కడియాల లక్ష్మీనారాయణ కడప జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కార్తీక్ జిల్లా వైయస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి సుంకర రవికుమార్ వైఎస్ఆర్సిపి యువ నాయకుడు ఆదిరెడ్డి రాష్ట్ర సోషల్ మీడియా సెక్రెటరీ విజయ్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో మిరవణి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో సోమవారం సందర్భంగా సాయంత్రం దేవస్థానం వారిచే స్వామి అమ్మవార్ల మిరవణిఆలయం లోపల ఆలయ కార్యనిర్వహణాధికారి కే.వి.రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పాలతల క్షేత్రంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లి మర్రి మండలం గంగనపల్లి పంచాయతీ పొలత ల క్షేత్రంలో సోమవారం ఉదయం 7 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడం జరిగింది ఆ వ్యక్తి వయసు సుమారు 60 ఉండవచ్చని ఘటనా స్థలంలో ఎటువంటి ఆధారం లభించలేదని అతని ఒంటిపై తెల్లని చొక్కా, గళ్ళ లుంగి కలదని బట్టతల ఉందని ఎవరైనా ఈ మృతదేహాన్ని గుర్తిస్తే పెండ్లిమర్రి పోలీసులను సంప్రదించాలని ఎస్సై తులసి నాగప్రసాద్ తెలియజేశారు వారి బంధువులు ఎవరైనాఉంటే ఈనెంబర్‌ను 9121100527ను సంప్రదించాలని తెలిపారు..

## బ్రహ్మంగారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న కన్యవల్లయపల్లి గ్రామస్తులు

బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : రాత్రికి గోవిందమాంబ సమేత వీర బ్రహ్మేంద్రస్వామి కళ్యాణం జరగనుండగా కందిమల్లయపల్లి గ్రామస్తులు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం వేళ మేళ తాళాలు కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలతో కందిమల్లాయపలె ప్రముఖులు ప్రజలు కళ్యాణం కోసం పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు వీటితోనే గోవింద మాంబ సమేత బ్రహ్మంగారి కళ్యాణం జరగనుందిఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు.



## శ్రీ నిత్య పూజ స్వామి హుండీ లెక్కింపు

– పెరిగిన హుండీ ఆదాయం 14,96,073



సిద్ధవటం, మేజర్‌న్యూస్; మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు వేసిన కానుకలు హుండీ లెక్కింపు చేపట్టగా 14, 96,077రూ ఆదాయం వచ్చిందని ఎండోమెంట్ ఇన్చార్జి ఈవో శ్రీధర్ తెలిపారు సిద్ధవటం మండలంలోని లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల భాగంగా శుక్ర, శని, ఆది, వారంలో మూడు రోజులు పాటు భక్తులు వేసిన కానుకలు హుండీ లెక్కింపు సోమవారం నిత్య పూజ కోన లో చేపట్టామనిఅన్నిశాఖల అధికారులుపోలీసులసహకారంతోబ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ రాజేంద్రప్రసాద్ సిఎఫ్ఓ, కిరణ్‌కుమార్ రెడ్డి, చంద్ర, అర్చకులుసుబ్రహ్మణ్యంశర్మ,ఏఆర్‌పోలీసులు,సిద్ధవటంపోలీసులు పాల్గొన్నారు.

## బండ వీధికి దారేది



పీలేరు మేజర్‌న్యూస్ : తరుచు ప్రమాదలే పట్టించుకునే నాథుడే లేరు పాదాచారులు వెళ్ళడానికి ఇబ్బ ందిగా మారిన బండవీధి అధికారులు, ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పట్టించుకోవడంలేదు. దినదినాభివృద్ధి చెందుతున్న పీలేరు పట్టణంలో పట్టణ నడిబొడ్డున ఉన్న బండ వీధిలో దారి సమస్య నెలకొంది.ఒకప్పుడు పీలేరు పట్టణంలోని బండ వీధిలో ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు నిత్యం వస్తు పోతూ ఉండేవి. దీంతో బండ వీధిలో ఎటువంటి ఇబ్బందులు కలగలేదు. పక్కనఉన్న జూనియర్ కళాశాల క్రీడా మైదానానికి కూడా చాలా చక్కగా సులభ మార్గంలో వెళ్లేవారు. రాను రాను బండ వీధి ముందు భాగములో ఆక్రమణలకు గురై దారి లేకుండా కనుమరుగయ్యింది. ఇక్కడ నివసించే వృద్ధులు, గర్భిణీలుకు ఏదన్న ప్రాణాంతకమైన విపత్తు ఏర్పడితే రోడ్డు వరకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొని ఉంది బండ వీధిలో రోడ్డు మార్గంపొడవున ఎన్నో ద్విచక్ర వాహనాలు అడ్డదిడ్డంగా ఉండడంతో ఇబ్బందిగాఉంది. పాదాచారులు ద్విచక్ర వాహనదారులు కాలువ ముందు భాగంలోనే పడి అనేక ప్రమాదాలకు గురవుతున్నారు ఎన్నికలు సమీపించే కొద్దీ ఆయా పార్టీ నాయకులు బండ వీధికి దారి కల్పిస్తామని హామీలు ఇవ్వడమే తప్ప ఎన్నికల అయిన తర్వాత పట్టించుకోకపోవడం శోచనీయం అలాగే పీలేరు రెవెన్యూడివిజన్ అయిన తర్వాత కూడాపీలేరు ప్రధాన కేంద్రంగా ఉన్న పీలేరు పట్టణంలోని బండ వీధిలో దారి సమస్య నెలకొని ఉండడంతో ఇటు పాలకులు గానీ అధికారులు గానీ పట్టించుకోకుండా పోవడం విచారకరం. ప్రస్తుతం స్థానిక సంస్థ ఎన్నికలు సమీపించే కొద్దీ మరి ఎలాంటి హామీలు ఇస్తారో కూడా వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. బండ వీధి ముందు భాగంలో కాలువ ఉండడంతో అచ్చట దారి లేక వాహన దారులు పడి ప్రమాదాలకు గురవుతున్నారు ముఖ్యంగా బండవీధి దారి సమస్యపై పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడం శోచనీయశి.పీలేరుశాసనసభ్యులు నల్లారికిషోర్‌కుమార్ రెడ్డి ఉన్నతాధికారులు స్పందించి బండ వీధికి దారి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాల్సిఉంది.

## లింగాల మండలంలో నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ సిబ్బంది నిరసన



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలో గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్‌వోలు), వీఆర్‌ఏలు గ్రామ సర్వే సిబ్బంది సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర స్థాయి జేఏసీ పిలుపు మేరకు ఈ నిరసన చేపట్టగా, మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన రెవెన్యూ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల రెవెన్యూ సిబ్బందిపై పని ఒత్తిడి విపరీతంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ అసలు విధులకు తోడు వివిధ శాఖలకు సంబంధించిన అదనపు బాధ్యతలు అప్పగించడం వల్ల మానసిక ఒత్తిడి అధికమవు తోందని తెలిపారు. అధిక పనిభారం కారణంగా కొంతమంది అధికారులు రోడ్డు ప్రమాదాలకు గురవడం, మరికొంతమంది తీవ్రమానసిక ఆందోళనకు లోనవుతున్న ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. రెవెన్యూ సిబ్బందిపై ఉన్న అదనపు పనిభారాన్ని తగ్గించి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని పని పరిస్థితులను మెరుగుపరచాలని కోరారు.నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమం అనంతరం ముగిసింది.

## మామిడి కవర్లను ఉద్యాన రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ సూచనలు - 5.5 కోట్ల మామిడి కవర్లు పంపిణీకి సిద్ధం - జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి ఎస్.ఎస్.వి సుభాషిని



మదనపల్లె,మేజర్‌న్యూస్ : ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 5.5 కోట్ల మామిడి కవర్లు పంపిణీకి సిద్ధం చేస్తున్నట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి ఎస్.ఎస్.వి సుభాషిని తెలియజేశారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మతో కలిసి ఆమె మామిడి కవర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ జిల్లాలో మామిడి 37వేల హెక్టార్లలో సాగవుతుందని,అందులో అధిక భాగం తినడానికి అనువైన రకాలైన బేనిషాన్,రసాలు, హిమాం పసంద్,మల్లిక,ఖాదర్ రకాలలో సాగులో ఉన్నాయన్నారు.మామిడి పంటలో అధిక ఆదాయం పొందాలంటే కవర్లు ఉపయోగం తప్పనిసరి అన్నారు. కాయ చిన్నగా ఉన్నప్పుడే కవర్ తొడగడం వలన కాయపై చీడపీడల ప్రభావం ఏమి ఉండదు, రసాయన మందుల పిచికారి చేసినా కాయపై పడవు,ముఖ్యంగా పండు ఈగ నుండి కాయను కాపాడవచ్చు దీంతో కాయ పరిమాణం నాణ్యత పెరిగి మంచి రంగుతో నిగారిస్తుంద న్నారు.కావున మార్కెట్లో అధిక ధర పలుకుతున్న ఒక్కో కవర్ ధర 2/–రూపాయలుప్రభుత్వం50%రాయితీ అంది స్తోందన్నారు.కావున కవర్లుకావాల్సిన రైతులు తమ పరిధిలోని రైతుసేవాకేంద్రాల ద్వారా లేదా ఉద్యాన అధికారులను సంప్రదించాలని తెలియజేశారు

## బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి తీవ్రమైన అడ్డంకి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి తీవ్రమైన అడ్డంకి అని వైద్యాధికారి డాక్టర్ హిమబిందు మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక లేపాక్షి డిగ్రీ కాలేజీ నందు బాల్య వివాహాలపై బాలికలకు సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ అవగాహనా సమావేశంలో వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి తీవ్రమైన అడ్డంకి, పిల్లల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు అవకాశాలను దెబ్బతీసే ఈ అనర్థక ఆచారాన్ని పూర్తిగా నిర్మూలిం చడం సమాజం మొత్తానికి ఉన్న బాధ్యత అని వివరించారు. భారతదేశంలో బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ అమల్లో ఉందని ఈ చట్టం ప్రకారం అమ్మాయిలకుకనీస వివాహ వయస్సు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు కనీస వివాహ వయస్సు 21 సంవత్సరాలు అని తెలిపారు. బాల్య వివాహం జరిపిన వారిపై లక్ష రూపాయలు జరిమానా మరియు రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తారని స్పష్టం చేశారు. బాల్య వివాహాల వలన బాలికల విద్య మధ్యలోనే ఆగిపోవడం, తక్కువ వయస్సులో గర్భధారణ వల్ల ఆరోగ్య సమస్యలు, ఆర్థిక స్వావలంబన కోల్పోవడం, గృహ హింస సామాజిక అన్యాయం పెరగడం వుంటాయని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనుమానాస్పద బాల్య వివాహాల గురించి వెంటనే సంబంధిత అధికారులకు అనగా పోలీసులకు గాని, అంగన్వాడీ కార్యకర్తలకు గాని, వైద్య సిబ్బందికి గాని లేదా 1098గానిసమాచారం ఇవ్వాలని, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం కలిసి పనిచేయాలని వివరించారు. ప్రతి బాలికకు విద్య, ఆరోగ్యం, స్వేచ్ఛతో కూడిన భవిష్యత్తు కల్పించడం మనందరి బాధ్యత అని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు పాటు పడతామని ప్రతిజ్ఞ చేసారు. అలాగే కాన్సర్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి మెమెంటో మరియు ప్రశంసాపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, సి ఓ సుబ్బారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి 300కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు

మండల మైనార్టీ అధ్యక్షుడు గఫూర్ రెహమాన్



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్; బడ్జెట్లో ప్రధానమంత్రి జన్ యోజన ద్వారా రాష్ట్ర మైనార్టీ ల సంక్షేమానికి 300 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు.తెలిపిన ఒంటిమిట్ట మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్ కూటమి ప్రభుత్వం సం+మ పథకాల అమలులోమైనార్టీలకు పెద్ద పీట వేస్తోందని తెలిపారు. ఒంటిమిట్ట లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సోమవారం విలేకరులతో మాట్లాడారు ఉర్దూ భాషాభివృద్ధికి 7.78కోట్లు, ఉర్దూ ఘర్, ఉర్దూ గ్రంధాలయాల అభివృద్ధికి 2.85కోట్లు మైనార్టీనిరుద్యోగులశిక్షణకు 3.97కోట్లు కేటాయించారు.తల్లికివందనం పథకాన్ని15శాతం మైనార్టీలకువర్తింపజేస్తున్నారని గఫార్ రహిమాన్ పేర్కొన్నారు

# స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ఎస్ఎస్‌కు శ్రీకృష్ణదేవరాయ సేవా రత్న జాతీయ పురస్కారం



**కడప జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్;** బ్రహ్మంగారి మఠం తోటపల్లి గ్రామంలోని శ్రీ అచలానంద ఆశ్రమంలో ఘనంగా రాయల జాతీయ మహాకవి సమ్మేళనం మరియు శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కార ప్రధాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ అల్లం రంగ నాయకులు, అధ్యక్షులు బొల్లు రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సభకు ఎన్. తులసి రెడ్డి, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటెరు శ్రీనివాసులు రెడ్డి, అలాగే విరజానంద స్వామి తదితర విశిష్ట అతిథులు హాజరయ్యారు. కవుల సమక్షంలో స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ఎస్ ఎస్‌కు శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కారం అందజేయబడింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ మాట్లాడుతూ, భవిష్యత్తులో దేశీయ గోవుల స్వచ్ఛమైన గోమూత్రానికి పాల కంటే అధిక ధర లభించే అవకాశముందని తెలిపారు. ప్రస్తుతం తన పరిశోధనలో భాగంగా దేశీయ గోమూత్రంతో తయారు చేస్తున్న ఔషధాలు వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో గోమూత్రం ఆధారంగా మరిన్ని వ్యవసాయ పర్యావరణ అనుకూల ఔషధాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా, డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ రచించిన "చీని,బత్తాయి, నిమ్మ" పుస్తకాన్ని వేదికపై ఉన్న ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.



# ఏఐటియూసి మహాసభలను జయప్రదం చేయండి

– సంబంధిత పోస్టర్లు విడుదల



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఈనెల 22,23 జరిగే ఏఐటియూసి 12వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియూసి నేతలు బాదుల్లా, రామాంజనేయులు, కొత్తకాల్వ బ్రహ్మం, ప్రభావతి లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో సంబంధిత గోడపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక వర్గంపై ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం దాడి జరుగుతోందన్నారు. కార్మిక హక్కులపై నిరంకుశ పాలన కొనసాగుతుందని ఆవేదన వెలిబుచ్చారు. కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేసి, కొత్తగా నాలుగు లేబర్ కోడ్ లను తేవడం శోచనీయం అన్నారు. దీంతో కార్మికులు, యజమానులకు బానిసలుగా మారాల్సి వస్తుందని, దీనికి తోడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనం పెరగడం లేదన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మికులకు సెప్ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉండగా, ప్రభుత్వం విస్మరించినట్లు వెల్లడించారు. మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలోవివిధకార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన పై సమీక్ష



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల అభివృద్ధి అధికారి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ నెల ఫిబ్రవరి 17వ తేదీ మంగళవారం నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై చర్చించారు. మండలంలోని అన్ని కళాశాలలు, ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో 1నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు ఉచితంగాఆల్బెండజోల్ 400మి.గ్రామాత్రలు పంపిణీ చేయనున్నట్లు వైద్యాధికారి ఇలియ రాణి తెలిపారు. ఏ కారణం వల్లైనా మాత్రలు వేసుకోని పిల్లలకు ఫిబ్రవరి 24న మాప్అప్ డే రోజున పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాభివృద్ధికి డీవార్మింగ్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సూచించారు. ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంపరిధిలో మండలవ్యాప్తంగా 10,300 ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారినాగభూషణం,ఆశ నోడల్ ఆఫీసర్అరుణ, సూపర్‌వైజర్లు కృష్ణప్రియ, శోభన్ బాబు ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్‌కు శ్రీకృష్ణదేవరాయ సేవా రత్న జాతీయ పురస్కారం



**మైదుకూరు మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారిమఠం తోటపల్లె గ్రామం శ్రీ అచలానంద ఆశ్రమం లో సోమవారంశ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా జరిగిన రాయల జాతీయ మహాకవి సమ్మేళనం, శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కారం సభలో రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ కు శ్రీకృష్ణదేవరాయ సేవ రత్న జాతీయపురస్కారంప్రధానంచేశారు. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలోశాసనాలు,వీరగల్లులు,పురాతన ఆలయాల చరిత్ర, పుష్పగిరి కుడ్య శిల్పాల విశిష్టతపై చేస్తున్న పరిశోధన, పుష్పగిరిని విద్యార్థులు సందర్శించడంలో పాటుపడడం వంటి విషయాలను గుర్తించి ఈ అవార్డు తనకు వరించిందని తెలిపారు. బొమ్మిశెట్టికి పూలమాల వేసి శాలువా కప్పి, ప్రశంసా పత్రాన్ని రాయల భువన విజయం సాహిత్య వేదిక అధ్యక్షులు బొల్లు రామ్మోహన్, శ్రీకృష్ణదేవరాయ ఫౌండేషన్ చైర్మన్ అల్లం రంగనాయకులురాయల్ అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు ఎస్ తులసి రెడ్డి, తెలుగు శ్రీలంక జనతా ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బౌద్ధ గురువులు బోధిహీన్, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి, కవి రచయిత తోట రామ్మోహన్, ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ బొమ్మిశెట్టి మోహన్, పూర్వ అధికార భాష సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, పులివెందల రచయిత కొండారెడ్డి, కేంద్రసాహిత్య అకాడమీఅవార్డుగ్రహీత డీకే చదువుల బాబు, వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, తెలుగు కళావేదిక అధ్యక్షురాలు కోడూరు సుమన శ్రీ,యోగివేమనవిశ్వవిద్యాలయఅకాడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ కొప్పోలు రెడ్డిశేఖర్ రెడ్డి పాల్గొన్నారు

# లేబాకువారిపల్లి గ్రామంలో వీరభద్ర స్వామి ఆలయ ప్రారంభోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న ముక్కా రూపానంద రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు

**పుల్లంపేట, మేజర్‌న్యూస్;** పుల్లంపేట మండలం, వత్తలూరు పంచాయతీలేభాకు వారిపల్లి గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, మండల అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ శిఖర,నందీశ్వర ధ్వజ ప్రతిష్ఠ,శివలింగము, మహాగణపతి మరియు సుబ్రహ్మణ్య స్వామి ప్రతిష్ఠలతో భక్తులు కు ఆధ్యాత్మిక సంతృప్తిని ఇస్తుందని ఈ కార్యక్రమం గ్రామవాసుల కోసం ఒక గొప్ప ఆధ్యాత్మిక అనుభవంగా నిలుస్తుందని,ఈ ఆలయం గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా మారి, భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలకూ ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు,ఆరె సుధాకర్ నాయుడు,నారాయణ నాయుడు, మారోతుమల్లికార్జున జి.కే సుబ్బారెడ్డి, బీ.సీనాయకులు భీమిశెట్టి నారాయణ,అనపాల చంద్ర, నాగేశ్వర నాయుడు, ఆదినారాయణ రెడ్డి,శంకర్ రెడ్డి, బత్తిన వేణు గోపాల్ రెడ్డి, ముళ్ళగూరుమణి నాయుడు, నాగినేని చెంగయ్య, సన్నపనేని సుధీర్, దేవినేని నారాయణ, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# భద్రకాళి ఆలయంలో ముక్క ప్రత్యేక పూజలు

- భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కమనీయ కళ్యాణం
- ముక్కారూపానంద రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఆలయ నిర్వహాకులు





**చిట్వేలి మేజర్‌న్యూస్ :** ఎంతో చరిత్ర కలిగిన 600 సంవత్సరాల చరిత్ర యాదయ్య సొంతం, భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి, ఆలయాన్ని రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ముక్క రూపానంద రెడ్డి, ఆలయ నిర్వహకుల ఆహ్వానం మేరకు సందర్శించారు. సోమవారం, భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముక్కారూపానంద రెడ్డికి ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి స్వామివారి వస్త్రం బహుకరించి సత్కరించారు. ఈ సందర్భంగా ముక్కారూపానంద రెడ్డి, మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలయాన్ని సందర్శించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కమనీయ కళ్యాణాన్ని తిలకించామని అన్నారు. నియో జకవర్గ వ్యాప్తంగా పాడి పశువులతో పచ్చని పంట లతో రైతులు చల్లగా ఉండాలని ప్రజలు అభివృద్ధి వైపు వెళ్లాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షిం చారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వా హకులు కూటమినాయకులుతదితరులు పాల్గొన్నారు.



# కల్తీ మద్యం కేసులో కోర్టుకు హాజరైన జోగి సోదరులు

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు కల్తీ మద్యం కేసులో నిందితులుగా ఉన్న ఏ 32 మాజీ మంత్రి జోగి రమేష్ ఆయన సోదరుడు ఏ 33 జోగి రాము, ఏ 29 అల్లాబక్షు, ఏ 19 అన్నర్రాసు, ఏ 16 కిరీకంటి రవి, ఏ 14 బాలరాజు, ఏ6 మని మారన్, ఏ 5 రాజేష్,మొత్తం ఎనిమిది మంది నిందితులు సోమవారం తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టు లో విచారణ నిమిత్తం హాజరయ్యారు. అనంతరం కేసు వాయిదా పడడంతో జోగి సోదరులు మల్లయ్య కొండకు బయలుదేరారు. జోగి సోదరులను కలవడానికి తంబళ్లపల్లెకు చెందిన వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున కోర్టు వద్దకు హాజరయ్యారు. జోగి సోదరులు కూడా హాజరవుతున్న సందర్భంగా ములకలచెరువు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టు నుండి బయటకు వచ్చిన జోగి సోదరులకు వైకాపా నాయకులు పెద్ద ఎత్తున హర్షద్వానాలు ప్రకటించారు.



# జేపీసీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె జేపీసీ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకృష్ణ దేవరాయల 556వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.జెపిసి అధ్యక్షులు వై.ఎస్ మునిరత్నం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా,బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్, మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,వైస్ ప్రెసిడెంట్లు రేగడి ప్రసాద్ కుమార్,రెడ్డి శశి కుమార్,బోర్వెల్ నాగరాజ,ఆకుల కృష్ణమూర్తి, జాయింట్ సెక్రటరీ నర్రి బాబాయ్,జనసేన నాయకురాలు దారం అనిత సీతక యుగంధర్, సుంకర రామచంద్ర,కార్యవర్గ సభ్యురాలు తోట పద్మావతి రాయల్,ఓసూరి కిరణ్ కుమార్ తది తరులు హాజరయ్యారు.ముందుగా శ్రీకృష్ణ దేవరా యల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అలాగేశ్రీకృష్ణదేవరాల చరిత్రను వారి సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాలు స్ఫూర్తితో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. అనంతరం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ రాయల్ వినతిపత్రం అందజేశారు. ఇందులో ముఖ్యంగా మదనపల్లెకు కాపు భవన్ మంజూరు చేయాలని,కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని,ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో అన్నమయ్య జిల్లాను శ్రీ కృష్ణదేవరాయల జిల్లాగా మార్చేలా మాట్లాడాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రేగడి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ బసినికొండ వై జంక్షన్ వద్ద కుల,మత, రాజకీయాలకు అతీతంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలనుజరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ప్రభుత్వం మదనపల్లె జిల్లాను ఏర్పాటు చేయని కారణంగా అన్నమయ్య జిల్లాకు శ్రీకృష్ణ దేవరాయల మదనపల్లి జిల్లాగా పేరు పెట్టేలా అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ప్రజల ఆకాంక్షలను నెర వేర్చాలని కోరారు.శ్రీ కృష్ణ దేవరాయల వర్థంతిని, జయంతిని ప్రభుత్వంఅధికారికంగానిర్వహించాలని కోరారు. జేపీసీ గౌరవ అధ్యక్షులు మరియు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్న మయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ జేపీసీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణదేవరాయ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.త్వరలో అమరావతిలోను 100అడుగులకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని రాజకీయాలకతీతంగా అందరూ సమన్వయంతో చేసుకోవడం హర్షణీయమని పేర్కొన్నారు. ఇదేస్ఫూర్తితో విగ్రహ ప్రదేశాన్ని మరింత అభివృద్ధి చేయడానికి జేపీసీ చర్యలు తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.డీకే అమర నాథ్ మాట్లాడుతూ బైపాస్వైజంక్షనులో కృష్ణదేవ రాయ విగ్రహానికి ఎదురుగా ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి కూడలికి మరింత తీసుకు వన్నెను తీసుకు వస్తామన్నారు.గణిరాయల్మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పేరును మదన పల్లిశ్రీకృష్ణదేవ రాయలజిల్లాగామార్చాలని డిమాండ్చేశారు.ఈ కార్యక్రమంలో రత్నమ్మ,రెడ్డి శేఖర్, బాలాజీ చంద్ర శేఖర్, మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ బుసిరెడ్డి శారదా రెడ్డితోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

- హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా, పలువురు ప్రముఖులు
- కాపు భవన్ ఏర్పాటు,కోటి రూపాయలు ఆర్థిక సాయానికి వినతి
- అన్నమయ్య జిల్లా పేరును శ్రీకృష్ణదేవరాయల జిల్లాగా మార్చాలని డిమాండ్



# ఒంటిమిట్ట పెట్రోల్ బంక్ దగ్గర తృటిలో తప్పిన పెను ప్రమాదం



**ఒంటిమిట్ట, మేజర్న్యూస్;** మండల కేంద్రమైన ఒంటి మిట్ట. నరవకాటిపల్లికి చెందిన టి. శివారెడ్డి పెట్రోల్ బంక్ దగ్గర స్కూటర్కు పెట్రోల్ నింపుకొని వస్తూ హైవేరోడ్డు ఎక్కాడు వెంటనే కడప నుంచి వస్తున్న కారు శివారెడ్డి స్కూటర్ను ఢీకొనడంతో తలకు బలంగా గాయాలు కావడంతో ఆటోలో ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయనకు చికిత్సలు చేసి వెంటనే108 అంబులెన్స్లో రిమ్స్కు తరలించారు.

# జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం - 2026 డైరీ అద్భుతం

– డైరీ ఆవిష్కరణ వేళ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంసలు



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం-2026 నూతన డైరీని మదనపల్లె శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా ఆవిష్కరించారు.సోమవారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మౌలాలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై తన చేతుల మీదుగా డైరీని ఆవిష్కరించారు.అనంతరం మౌలాలి మాట్లాడుతూ 2026 సంవత్సరం రేషన్ డీలర్ల సంక్షేమానికి కట్టుబడి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వడంతోపాటు ఎమ్మెల్యే సహకారంతో రేషన్ డీలర్లు సమస్యలను అధిగమించి,ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే విధంగా సేవలు అందిస్తామని పేర్కొన్నారు.లబ్ధిదారులకు సకాలంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చంద్రశేఖర్, శివరాం రెడ్డి,భీమయ్య,రమణారెడ్డి,శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ నవీన్చౌదరి,టిడిపిసీనియర్నాయకులు గిరీష్కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పిటీయంలో శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు

**పెద్దతిప్పసముద్రం, మేజర్న్యూస్ :** మండల కేంద్రం పిటీయం లోని బస్టాండ్ వద్ద శ్రీ కృష్ణ దేవరాయల వారి 556 వ జయంతి సందర్భంగా పిటీయంలోని స్థానిక మాజీ సర్పంచ్ రియాసత్ అలీ ఖాన్ ఆధ్వర్యం లో శ్రీ కృష్ణ దేవరాయల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం అక్కడున్నవారికి స్వీట్లు అరటి పండ్లు పంపిణీ చేసి ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రియాసత్ అలీ ఖాన్తో పాటు మెకానిక్ సూరి. నంది మూర్తి పెనుగొండ శ్రీనివాసులు స్కూల్ కమిటీ చైర్మన్ రాము సాయి రవి సునంద తదితరులు పాల్గొన్నారు.



# 20 నుంచి ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత అడ్మిషన్లు..!

– మండల విద్యాశాఖ అధికారి రమణయ్య

**దువ్వూరు, మేజర్న్యూస్ :** మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లోని ఒకటవ తరగతిలో 25 శాతం ఉచిత అడ్మిషన్లను ప్రభుత్వం కల్పిస్తోందని ఎంఈవో రమణయ్య తెలిపారు.ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ 2026 - 27 విద్యా సంవత్సరానికి ఉచిత అడ్మిషన్ల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఒకటవ తరగతిలో చేరడానికి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఐబి, సిబిఎస్ఈ, ఐసిఎస్సి, స్టేట్ సిలబస్ లో ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో దరఖాస్తుల చేసుకోవాలని, ఈనెల 20వ తేదీ నుండి మార్చి నెల పదవ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవడానికి గడువు ఉందన్నారు. వెబ్సైట్లో గ్రామ వార్డు సచివాలయాల నుండి ఎమ్మార్సీ నుండి దరఖాస్తులు ఆన్లైన్లో చేసుకోవాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాలు మీసేవ కేంద్రాలు ఇంటర్నెట్ కేంద్రాలు దరఖాస్తుదారులకు సహకరించాలని కోరారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న పిల్లలను అనగా అనాథలు, హెచ్ ఐవిబాధితులు,దివ్యాంగులు,ఎస్సీ,ఎస్టీ వర్గాలు ఆర్థికంగావెనుకబడినవర్గాలైన మైనారిటీలు, బీసీలు,ఓసిలుఅర్హులని తెలిపారు. సెంట్రల్ సిలబస్ ఉన్న పాఠశాలల్లో 2020వ సంవత్సరం ఏప్రిల్ 2 తేదీ నుండి 2021వ సంవత్సరం మార్చి 31వ తేదీ మధ్య జన్మించి ఉండాలన్నారు. స్టేట్ సిలబస్ ఉన్న పాఠశాలల్లో 2020 సంవత్స రం జూన్ రెండో తేదీ నుండి 2021 వ సంవత్సరం మే 31 మధ్య జన్మించి ఐదు సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ఆధార్ కార్డు, ఓటర్, రేషను, పాస్పోర్టు, భూమి హక్కుల పత్రం, డ్రైవింగ్ లైసెన్సు, విద్యుత్ బిల్లు లాంటివి చిరునా మాకు ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రూ 1,20,000 పట్టణ ప్రాంతాల్లో రూ1,44,000 లోపుఆదాయం ఉండాలన్నారు. అభ్యర్థులకు సంబం ధించిన సచివాలయా లకు మూడు నుండి ఐదు కిలోమీటర్ల దూరం పరిధిలోని ప్రైవేటు పాఠశాల లను ఎంపిక చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. అయితే ఒక కిలో మీటర్పరిధిలోని పాఠశాలలకు ప్రథమ ప్రాధాన్యత లభిస్తుందన్నారు. రిజర్వేషన్ల ప్రకారమే అర్హులైన వారికి సీట్లు రాష్ట్రస్థాయిలో లాటరీ పద్ధతిలో కేటాయింపుజరుగుతుందని తెలిపారు. 1800-4258-599 టోల్ ఫ్రీ నెంబర్కు సందేహాలకు సంప్రదించాల న్నారు. అర్హులైన విద్యార్థుల ఎంపిక కోసంమార్చి నెల 20వతేదీనలాటరీ తీసి ఫలితాలు వెల్లడి స్తారని వారు తెలిపారు. అడ్మిషన్ల సమయంలో జనన ధ్రువీకరణ పత్రం, వైకల్య సర్టిఫికెట్, వార్షికాదాయ సర్టిఫికెట్, కులధృవీకరణ పత్రం లాంటివిసమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు సమ యంలో వినియోగంలో ఉన్న రెండుఫోన్నెంబర్లనునమో దుచేయాల్సి ఉంటుందన్నారు. ఆ ఫోన్ నెంబర్లకు ఎంపికైన అభ్యర్థులకు మెసేజ్లు వస్తాయని అయన వివరించారు.



# వెలుగు సంస్థలో ఘనంగా లిఖిత్ రాయల్ జన్మదిన వేడుకలు

– దివ్యాంగ చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థలో సోమవారం కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి మనువడు లిఖిత్ రాయల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా వికలాంగులకు,వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారికి అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.సాధారణంగా ప్రత్యేక సందర్భంలోనే కాకుండా,నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ఒక కురవంక పంచాయతీ పరిధిలోనే కాకుండా,మదనపల్లి నియోజకవర్గ పరిధిలో మరియు జిల్లా పరిధిలో కోరిన సహాయం చేస్తూ,అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న చలపతికి మరియు వారి కుటుంబ సభ్యులకు మరీ ముఖ్యంగా ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న లిఖిత్ రాయల్ పెళ్లిరోజు జరుపుకుంటున్న పసుపులేటి చలపతి మరియు వారి సతీమణి పసుపులేటి పార్వతిలకి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలకాలం ప్రజలకు సేవ అందిస్తూ,మరెంతో మందికి సహాయం చేస్తూ ఆదర్శంగా జీవించాలని వెలుగు సమస్త నందు ఉన్న వృద్ధులు,వికలాంగులు మరియు అనాథలు ప్రార్థన చేసి,దీవించారు.ఇందులో భాగంగా పసుపులేటి చలపతిని వెలుగు సంస్థ సెక్రటరీ ఎం.ఉదయ్ కుమార్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మీలు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ వెలుగుసంస్థ ద్వారా దివ్యాంగులైన చిన్నారులు,వృద్ధుల ఆలనాపాలన చూస్తున్న ఉదయ్ మోహన్ రెడ్డి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.







## రంజాన్ మాసం సందర్భంగా ఉచితంగా సరుకులు పంపిణీ..

**బద్వేలు మేజర్ న్యూస్ :** పవిత్ర రమజాన్ మాసం పురస్కరించుకుని జమాయితే ఇస్లామ్ మాస్క్ అసోసియేషన్ ఆద్వర్యంలో సోమవారం స్థానిక ఫాతిమా మజీద్ ఆవరణంలో సుమారు 320 మందికి పైగా పేద ముస్లిం లకు ఉచితమూగ బియ్యము నిత్యవసర సరుకులు సోమవారం పంపిణి చేశారు. ప్రతి ముస్లిం సోదరునికి రేషన్ పంపిణిలో భాగంగా ఒక్కో వ్యక్తికి 23 కిలోల సన్న బియ్యం, ఉప్పు, పప్పు, పిండి, మంచినూనె తదితర వంటసరుకులను అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాషా మాట్లాడుతు జమాయితే ఇస్లామ్ మాస్క్ ఆద్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు.భవిష్యత్ లో పేదలకు మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు.అధ్యక్ష కార్యదర్శులు అల్లాబక్ష్, సరిటాల మౌలాలి మాట్లాడుతు తమవలె తమ ఇరుగు పొరుగు వారి కష్ట సుఖాల్లో పాలుపంచు కోవాలన్న ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముహమ్మద్ వారు సెలవిచ్చినట్లుగా పేద ముస్లిం కుటుంబాలకు గత కొన్ని సంవత్సరాలుగా పవిత్ర రమజాన్ మాసం పురస్కరించుకుని పెద్ద ఎత్తున రేషన్ పంపిణి కార్యక్రమం చేపడుతున్నామన్నారు. భవిష్యత్ లో జమాయితే ఇస్లామ్ మాస్క్ అసోసియేషన్ ఆద్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో అసోషియేషన్ ఉపాధ్యక్షులు మాబాష,కమిటి సభ్యులు, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు ఇళ్లలో చోరీ - పరిశీలించిన క్లూస్ టీం

### 27 తులాల బంగారం,రూ.5.5 లక్షల నగదు అపహరణ



చెన్నూరు మేజర్ న్యూస్:మండలంలోని బెస్త కాలనీలో ఆదివారం రాత్రి మూడు ఇళ్లలో గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కాలనీలోని పలువురు కుటుంబాలు లంకమల్ల,పోలతల శివాలయాల దర్శనానికి వెళ్లారు.ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకున్న దొంగలు మూడు ఇళ్లలో చొరబడి బీరువాల్లో ఉన్న బంగారు నగలు, నగదును దోచుకెళ్లారు.సీఐ కృష్ణా రెడ్డి తెలిపిన వివరాల మేరకు గగ్గెర లక్ష్మీదేవి భర్త వీరాంజనేయులు ఇంట్లో 24 తులాల బంగారం,రూ.2.5 లక్షల నగదు,గగ్గెర సునీత భర్త శివ ఇంట్లో 3 తులాల బంగారం,రూ.3 లక్షల నగదు,క్యామన కావ్య భర్త నిత్య పూజయ్య ఇంట్లో రూ.10,000 నగదు దొంగలు అపహరించినట్లు తెలిపారు.సమాచారం అందుకున్న వెంటనే క్లూస్ టీం ఎస్ఐ వినీలా సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాలను పరిశీలించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇంటిని తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు పొరుగు వారు, బంధువులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే బంగారు నగలు,నగదును భద్రంగా లాకర్లలో ఉంచుకోవాలని,వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అపరిచితులు ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు

### ఆలయ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్

సిద్ధవటం, మేజర్ న్యూస్; మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల భాగంగా అధికారులు పోలీసులు సమిష్టి కృషితో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేశారని ఆలయ పాలకవర్గ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ తెలిపారు మండలంలోని లంకమల అభయారణ్యంలో వెలసిన నిత్య పూజశ్వరుని కోనలో సోమవారం ఆలయ పాలకవర్గ చైర్మన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పోలీసులు అధికారులు సమిష్టి కృషితో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సమిష్టి కృషితో కృషి చేశారని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



# సిద్దులయ్య జాగరణలో మాజీ ఎమ్మెల్యే



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : మహాశివరాత్రి సందర్భముగా ప్రతి ఏటా శివరాత్రి మరుసటి దినం గ్రామస్తులు ఆనవాయితీగా నిర్వహించే సిద్దులయ్య జాగారణ కార్యక్రమానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై స్వామివారిని దర్శించుకొని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి లు హాజరైన సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బారామరాజు, కొండూరు సుదర్శన్ రాజు, శివకుమార్ రాజు, వెంకటేశ్ వర్మ, జిల్లా యూత్ సెక్రటరీ దమ్ము రఘు,ఎంపీటీసీ గని ఉపసర్పంచ్ సిద్దు రాయల్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.



## సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో వైభవంగా రథోత్సవం



పెద్దతిప్ప సముద్రం,మేజర్ న్యూస్. మండల కేంద్రం పిటియంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత వీరూ పాక్షేశ్వర స్వామి ఆలయంలో శివాలయం నిర్వాకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో వైభవంగా రథోత్సవం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం గంటల నుంచి మాలతో అభిషేకం. ఏకవార రుద్రాభిషేకం రుద్ర హోమం. పూర్ణోహుతి. మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి పిటిఎం పట్టణంలో సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో వైభవంగా రథోత్సవ కార్యక్రమం జరిగింది. అత్యంత వైభవంగా రథోత్సవం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పట్టణంలోని భక్తులు కొబ్బరికాయలు కొట్టి సాంప్రదాయంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలు కోలాటాలు మరియు శివనామ స్మరణల మధ్య రథోత్సవం వైభవంగా జరిగింది. రథోత్సవం సందర్భంగా స్వామీ వారిని దర్శించుకోవడానికి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు.అనంతరం అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను సనగరం పట్టాభి రామయ్య ఏర్పాటు చేశారు.

## పొలతల భక్తులతో పోటెత్తిన మఠం

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్. శివరాత్రి సందర్భంగా కొలతలకు వెళ్లిన శివ భక్తులు తిరుగు ప్రయాణంలో బ్రహ్మంగారిమఠంలో పోటెత్తారు లారీలతో అక్కదేవతల పాటలతో హో రెత్తించారు. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు బ్రహ్మంగారు గోవిందమాంబ సమేతంగా మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేలాదిగా వచ్చిన భక్తులు కు మఠం యాజమాన్యం విస్తృతమైన ఏర్పాటు చేసింది. తోట్లపల్లె అచల ఆనంద ఆశ్రమం వద్ద పీఠాధిపతులు విరజానంద స్వామి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించి కళాకారులకు సన్మానం చేశారు.

## రతనాల స్వామికి కుంకుమార్చన



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక పాత మార్కెట్ లోని రతనాల వెంకటేశ్వర స్వామి, లలితాదేవి (అన్నా చెల్లెలు) ఆలయంలో సోమవారం శ్రవణా నక్షత్రం సందర్భంగా మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆలయ మూలవిరాట్టులకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు, మహా నివేదనం, మహా మంగళ హారతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మహిళలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు.

## పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ గా ఎ.కృష్ణ మోహన్‌ని కొనసాగించాలి

### – రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాదెండ్ల బాబ్జి

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ గా ఎ.కృష్ణ మోహన్ ని కొనసాగించాలని రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాదెండ్ల బాబ్జి కోరారు. సోమవారం ఆయన ఈ విషయమై మాట్లాడుతూ ప్రస్తుతం ఏ. కృష్ణమోహన్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్‌గా విధులు నిర్వహిస్తున్నారని, మాతృశాఖ (బి.సి.వెల్ఫేర్ డిపార్ట్మెంట్) నుండి తిరిగి రమ్మని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ అయినప్పటికి, పౌర గ్రంథాలయ శాఖ అభివృద్ధి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆయనను కొనసాగించడం అత్యంత అవసరమని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వచ్చిన సంవత్సర కాలంలో బదిలీలు, పదోన్నతులు నియమ నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించడం, పెండింగ్ ఫైళ్ల పరిష్కారంలో వేగం తీసుకురావడం బదిలీలు, పదోన్నతులు నియమ నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని వివరించారు. సాంకేతిక అభివృద్ధిలో భాగంగా గ్రంథాలయాలలో డిజిటలైజేషన్ చర్యలు తీసుకున్నారని, కంప్యూటర్ల ఏర్పాటు మరియు సాంకేతిక సదుపాయాల పెంపు, శాఖ కార్యకలాపాలను ఆన్‌లైన్ మాధ్యమంలో అందుబాటులో ఉంచడం,



మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా మోడల్ లైబ్రరీ ఏర్పాటు (మంగళగిరి), రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ అభివృద్ధి పనుల్లో చురుకైన భాగస్వామ్యం, దీర్ఘకాల ప్రయోజనం దృష్ట్యా ఆయన ప్రారంభించిన పలు సంస్కరణలు పూర్తి స్థాయిలో అమలవ్వడానికి కనీసం మరొక సంవత్సరం సమయం అవసరమని వివరించారు. ఈ దశలో మార్పు జరగడం వల్ల కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మందగించే అవకాశం ఉందని తెలిపారు. పౌర గ్రంథాలయ శాఖ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం మరియు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఏ. కృష్ణమోహన్ ని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్‌గా కనీసం ఇంకొక సంవత్సరం పాటు కొనసాగించాలని కోరారు.

# గజ్జెల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవం

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం, గజ్జెల మల్లారెడ్డి ట్రస్టు ఆధ్వ ర్యంలో "గజ్జెల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవం" ఈ నెల 21వ తేదీ కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం అన్నమాచార్య సెనేట్ హాల్లో నిర్వహించనున్నట్లు ట్రస్ట్ కన్వీనర్ , సభా సమన్వయకర్త ఆచార్య నల్లపరెడ్డి ఈశ్వరరెడ్డి తెలిపారు. 2022-23 సంవత్సరానికి ఆంధ్రజ్యోతి దినపత్రిక పూర్వ సంపాదకులు కందుకుంట శ్రీనివాస్‌కు, 2023-24 సంవత్సరానికి ప్రజాశక్తి పూర్వ సంపాదకులు తెలకపల్లి రవికి, 2024-25 సంవత్సరానికి పలు పత్రికలకు సంపాదకులుగా పనిచేసిన సీనియర్ పాత్రికేయులు కొండుభట్ల రామచంద్రమూర్తికి గజ్జల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కారం అంద జేస్తున్నామని వివరిం చారు. ఈ సభకు యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకుల పతి, గజ్జెల మల్లారెడ్డి ట్రస్టు అధ్యక్షులు ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ సభాధ్యక్షులుగా వ్యవ హరిస్తారని తెలి పారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య ఘంటా చక్రపాణి రానున్నారని చెప్పారు. ప్రత్యేక అతిథిగా వై వి యు బాధ్య కులసచివులు ఆచార్య పి. పద్మ, గౌరవ అతిథిగా తెలుగు శాఖ విభాగాధిపతి ఆచార్య ఎం.ఎం. వినోదిని హాజరవుతున్నారని పేర్కొన్నారు. పురస్కార ప్రదానోత్సవ సభకు సాహితీవేత్తలు, గజ్జల మల్లారెడ్డి అభిమానులు, తెలుగు భాషా ప్రేమికులు, విద్యార్థులు, ప్రజలు అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

# పంచాయతీ భూమిపై అక్రమ నిర్మాణాలు



పట్టించుకోని ఈవో బ్రహ్మానందరెడ్డి - ఎబియంయస్ జెఎసి నేత గుర్రం నారాయణ డిమాండ్

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు పంచాయతీ పరిధి లోని పద్మావతి నగర్ అమర టీ స్టాల్ ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు చేపట్టడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రజల ఆస్తిగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం ఆక్రమించడం అత్యంత దురదృష్టకరం. ఈ విష యంపైగతంలోనే పంచాయతీ ఈవో బ్రహ్మానంద రెడ్డి మరియు రెవెన్యూ తహసిల్దార్ శివకుమార్ అధికారులకు రెండు దఫాలుగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని ఆయన విమర్శించారు. ప్రభుత్వ భూములను కాపాడలేని అధికారులు సామాన్య ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ఆయన ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గుర్రం నారాయణ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గంలో భూ కబ్జాదా రులు, రౌడీయిజం ఎక్కువైందని తెలిపారు.



# శ్రీ యోగ నేలమల్లేశ్వరస్వామిని దర్శించుకున్న ఆర్.జె.వెంకటేష్

- ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం నిమ్మనపల్లె మండలం,తవళం నందు వెలసిన శ్రీయోగ నేలమల్లేశ్వరస్వామిని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్ సతీసమే తంగా దర్శించుకున్నారు.ముందుగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికి ,స్వామివారి దర్శనభాగ్యం కల్పించి,తీర్థప్రసా దాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్.జె వెంకటేష్ మాట్లాడుతూ తవళం యోగ నేలమల్లేశ్వరస్వామి ఆలయం చరిత్ర కలిగిన శైవక్షేత్రంగా ప్రసిద్ధిగాం చిందన్నారు.ప్రస్తుతం ఆలయం ఎంతో అభివృద్ధి సాధించిందని,మదనపల్లి నియోజకవర్గం నుండే కాకుండా ఇతర నియోజకవర్గాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించు కుంటారన్నారు.మహాశివరాత్రి వేడుకలు ప్రతి ఏడాదిఎంతోఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ అని,అదే స్ఫూర్తితో ఈ ఏడాది ఎంతో వైభవంగా ఈ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇం దుకు ఆలయ కమిటీని ప్రత్యేకంగా ప్రశంసి స్తున్నట్లు ఆయన తెలిపారు.స్వామివారిని దర్శిం చుకోవడం ఆనందంగా ఉందని, నేల మల్లేశ్వర స్వామి కృపాకటాక్షాలతో ప్రజలు సుఖసంతో షాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# నేటితరం పాలకులకు ఆదర్శనీయులు శ్రీకృష్ణదేవరాయలు



- జయంతి వేడుకలలో కొనియాడిన కూటమి నాయకులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బలిజ సేవాసమితి జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో పుంగనూరు రోడ్డు,బైపాస్ వై జంక్షన్ నందు గల శ్రీకృష్ణదేవరాయల 556వ జయంతిని జెఏసి ప్రతినిధులు వై.యస్ మునిరత్నం,రేగడి ప్రసాద్ కుమార్ తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ 556 సంవత్సరాలు గడిచినప్పటికీ విజయనగర సామ్రాజ్య చక్రవర్తి కృష్ణదేవరాయల్ని ఇప్పటికీ తలుచుకుంటున్నామంటే చిన్న వయసులో ఆయన రాజుగా బాధ్యతలు స్వీకరించి తక్కువ సమయం పరిపా లన చేసినప్పటికీ ఆలయాలు,గోపురాలు అలాగే రైతులకు పశువులకు ఉపయో గపడే చెరువులు తవ్వించడం చక్కటి పరిపాలన అందించిన ఆయన అప్పటికీ, ఇప్పటికీఎప్పటికీ స్ఫూర్తిదాతఅన్నారు.ఆయన చూపించిన బాటలో ప్రభుత్వాలు నేడు నడుస్తున్నాయని అందరూ ఆయన పరిపాలన ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.అనంతరం బిజెపి సీనియర్ నేత చల్లపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ కృష్ణదేవరాయలు ఈ దేశంలోనే అత్యంత గొప్ప ఆదర్శవంతుడని చక్కటి పరి పాలనని అందించి ప్రజలకు అన్నికాల సౌకర్యాలు అందించి రాయలసీమను రతనాల సీమగా పరిపాలన సాగించిన కృష్ణదేవరాయలను స్ఫూర్తిగా తీసుకొని పాలకులుముందుకుసాగాలని సూచించారు.జనసేన రాయలసీమ కో-కన్వీనర్ రాందాస్ చౌదరి మాట్లాడుతూ అప్పట్లోనే ఇన్ని చెరువులు త్రవ్వించి వర్షపు నీటిని వడిచిపెట్టి సాగునీటిని ఉపయోగపడేలా చేసిన ఆయన ముందుచూపు భావితరాలకు ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ భాస్కర్ కుమార్ (మహర్షి),వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం,విజయభారతి విద్యాసంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎన్.సేతు,టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఆకుల కృష్ణమూర్తి,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్ కుమార్,బిజెపి సీనియర్ నేత పూల నాగరాజు,నిర్వాహకులు సవరాల కృష్ణమూర్తి,బోర్వెల్స్ నాగరాజు,బోర్వెల్స్ వెంకటేష్,బోర్వెల్స్ సుధాకర్ బాబు జనసేన నాయకులు గని,సీతక యుగంధర్ కొండయ్య పాల్గొన్నారు.